# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 196 | శనివారం 07–12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in


## తెలంగాణ తల్లికి కొత్త రూపం..

- తెలంగాణ తల్లి విగ్రహ నమూనా విడుదల
- బంగారు అంచు ఉన్న ఆకుపచ్చ చీర మెడలో కంటెతో విగ్రహం

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



పచ్చచీర గట్టి, కంకి చేతబట్టి అభయహస్తంబు చూబుతూ పిడికిలి గురుతులున్న పాదపీఠంబెక్కి నిండు ముత్తయిదువోలె కనులపండువలా కనిపిస్తోంది తల్లీ తెలంగాణ. తల్లీ నీకివే మా పాదాభివందనాలంటూ.. అందరూ చేతులెత్తి మొక్కేలా ఉంది తెలంగాణ తల్లి విగ్రహం. సరికొత్త తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం చేస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను ప్రభుత్వం విడుదల చేసింది. సచివాలయంలో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 9వ తేదీన తెలంగాణ తల్లీ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా

మిగతా 2లో

## దళితబంధు అడిగితే కేసులు పెడుతున్నారు..

- ప్రజల స్వేచ్ఛను కాంగ్రెస్ ప్రభుత్వం హరిస్తోందన్న కేటీఆర్
- సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టామని వ్యాఖ్య
- అంబేద్కర్ అభయహస్తం తెస్తామని చెప్పి దాని ఊసెత్తడం లేదని విమర్శ

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



ప్రజల స్వేచ్ఛను కాంగ్రెస్ ప్రభుత్వం హరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

మిగతా 2లో



## ఫ్రెండ్లీ పోలీస్ బాధితులకే రౌడీలకు కాదు!

- ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలు
- హాజరైన సీఎం, డిప్యూటీ సీఎం
- డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనాలను ప్రారంభించిన సీఎం
- రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు.అనంతరం ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు చేపట్టే ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాల లోగోను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అలాగే వరదల సమయంలో తక్షణం సేవలు అందించేందుకు వినియోగించే బోట్లను సైతం సీఎం ప్రారంభించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ కు ఉపయోగపడేలా నూతన బోట్లను ప్రభుత్వం బోట్లను రూపొందించింది. అలాగే హోంశాఖ నిర్వహించిన విజయోత్సవాలలో తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలను చాటిచెప్పేలా పలు ప్రదర్శనలు సైతం సాగాయి. ఈ సందర్భంగా పోలీస్ జాగిలాల ప్రదర్శన ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆకట్టుకుంది.అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో

మిగతా 2లో



## నరేందర్ రెడ్డిని కస్టడీకి అనుమతించి కోర్టు

- గడర్ల దాడి కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే
- నరేందర్ రెడ్డిని కస్టడీకి అప్పగించాలని కోర్టులో పిటిషన్

మిగతా 2లో

## నాడు బీఆర్ఎస్ ఉద్యోగ వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది

- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను BRS గాలికి వదిలేసింది
- నిరుద్యోగులకు గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదు
- కాంగ్రెస్ వచ్చాక TGPSCను ప్రక్షాళన చేశాం
- రాబోయే రోజుల్లో UPSC స్థాయికి తీసుకువస్తాం : భట్టి విక్రమార్క

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



అధికారంలోకి వచ్చిన తర్వాత ముందుగా నాలుగు నెలల కోసం వోట్ ఒన్ అకౌంట్ బడ్జెట్ పెట్టామని, 3లక్షల 69 వేల 286 మంది రెగ్యులర్ ఉద్యోగులకు, 2 లక్షల 86 వేల పెన్షనర్లకు నెల మొదటి రోజే జీతాలు చెల్లిస్తున్నామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఉద్యోగుల ఈఎంఐలు కట్టలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి మార్చి 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు నెలనెలా జీతాలు చెల్లిస్తున్నామని, నాడు బీఆర్ఎస్ ఉద్యోగ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ఆయన ఆరోపించారు. నాటి మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. డిసెంబర్ వరకు 52 వేల 118 కోట్లు అప్పు తెచ్చారని, గత

మిగతా 2లో

## రేపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

- ఈ నెల 8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం
- ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్
- సమావేశం ఉంటుందని వెల్లడించిన కేటీఆర్

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రేపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.

**ఏం విగ్రహమంటూ కేటీఆర్ ఆగ్రహం**

సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.



## రానున్న మూడు రోజులు తెలంగాణలో తేలికపాటి వర్షాలు

- ఎలాంటి హెచ్చరికలు జారీ చేయని వాతావరణ శాఖ
- కొన్ని జిల్లాల్లో రేపు ఉదయం పొగమంచు ఏర్పడవచ్చని వెల్లడి

మిగతా 2లో

## ప్రజలు సంతోషంగా ఉన్నందునే ప్రభుత్వం పండగ నిర్వహిస్తోంది

- తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందరి ఆనందానికి కారణమవుతోంది
- ప్రజలు సంతోషంగా ఉన్నందునే ప్రభుత్వం పండగ నిర్వహిస్తోంది
- ఈ ప్రజాపాలన పండగలో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం : మహేష్ గౌడ్

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందరి ఆనందానికి కారణమవుతోందని పేర్కొన్నారు. "ప్రజలు సంతోషంగా ఉన్నందునే ప్రభుత్వం పండగ నిర్వహిస్తోంది. ఈ ప్రజాపాలన పండగలో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము," అని అన్నారు. మహేష్ గౌడ్ ప్రకటన ప్రకారం, గత పదేళ్లలో బీఆర్ఎస్ కేవలం 50 వేల ఉద్యోగాలను అందించగలిగితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాది కాలంలో 50 వేలకుపైగా ఉద్యోగాలను కల్పించిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాన్ని ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారన్నారు. విద్యార్థుల కోసం మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచి, ఆసుపత్రుల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామన్నారు. "ఫామ్ హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రజాపాలన మీద ఎంత మాత్రం ప్రేమ లేదని" మహేష్ గౌడ్ విమర్శించారు. డిసెంబర్ 9న జరగబోయే ప్రజాపాలన వారోత్సవాలకు, తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి

మిగతా 2లో



## ప్రజలకు ఏం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు?

- భాజపా ఎంపీ ఈటల

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని నరేంద్రమోదీ సమున్నతంగా కాపాడుతున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

మిగతా 2లో

## హైదరాబాద్ బావర్చి బిర్యానీలో టాబ్లెట్లు..

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



వరల్డ్ వైడ్ గా హైదరాబాద్ బిర్యానీ అంటే పిచ్చ ఫేమస్. ఎక్కడెక్కడి నుంచే వచ్చి హైదరాబాద్ బిర్యానీని కుమ్మేస్తారు. ఆ రేంజ్‌లో టెస్ట్ ఉంటది కాబట్టే హైదరాబాద్ బిర్యానీకి ఫీదా అవుతుంటారు కస్టమర్లు. అలాంటిది ఇటీవల వరుసగా పలు బిర్యానీ హోటల్స్ లో నిర్లక్ష్యం కంటిన్యూ అవుతూనే ఉంది. వరుసగా జెర్రిలు, బొద్దింకలు, పురుగులు, సిగరెట్ పీక లాంటివి బిర్యానీలో దర్శనమిచ్చాయి.

అయితే తాజాగా బిర్యానీ తిందామని ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బావర్చీ రెస్టారెంట్‌కు వచ్చిన ఓ కస్టమర్‌కు బిర్యానీలో ఏకంగా

మిగతా 2లో

# ఫ్రెండ్లీ పోలీస్ బాధితులకే రౌడీలకు కాదు!

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాధ్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు.



గ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు.

## నరేందర్ రెడ్డిని కస్టడీకి అనుమతించి కోర్టు

- గడర్ల దాడి కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే
- నరేందర్ రెడ్డిని కస్టడీకి అప్పగించాలని కోర్టులో పిటిషన్
- రేపు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలించనున్న పోలీసులు



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

వికారాబాద్ జిల్లాలోని లగచర్ల దాడి కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డిని కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. నరేందర్ రెడ్డిని తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు .ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం నరేందర్ రెడ్డిని రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆయన ప్రస్తుతం చర్లపల్లి జైల్లో ఉన్నారు. అతనిని రేపు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలిస్తారు. రెండు రోజుల పాటు అక్కడ ప్రశ్నిస్తారు.

## తెలంగాణ తల్లికి కొత్త రూపం..

మొదటి పేజీ తరువాయి



విగ్రహ నమూనాను ప్రభుత్వం విడుదల చేయగా, యావత్ తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సరిగ్గా డిసెంబర్ 9వ తేదీన, ఆనాటి కేంద్రమంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిన రోజు కాగా, ఆదేరోజున తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేయడం విశేషం. ఈ శుభ సందర్భాన్ని రాష్ట్ర పండుగలా చేయాలని నిర్ణయించింది రేవంత్ సర్కార్. సబ్బండ వర్ణాలను కలుపుకుపోవడం మాత్రమే కాదు, అధికార, ప్రతిపక్షాలనే తేడా లేకుండా అందరికీ ఆహ్వానం పలుకుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. అందులో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్.. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తదితరులను సైతం ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు సీఎం రేవంత్ రెడ్డి. పనులు ఎంత వరకూ జరుగుతున్నాయో ఆరా తీశారు. సచివాలయంలో భారీ ఫౌంటేన్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఫౌంటేన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ఫౌంటేన్ కు చివరన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశారు. చూపరులను ఆహ్లాద పరిచేలాంటి వాతావరణం సైతం ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహావిష్కరణతో పాటు, ప్రజాపాలనా విజయోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించనుంది తెలంగాణ ప్రభుత్వం.ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను చూస్తే.. ఆ తల్లి దర్శనం కలిగిన వెంటనే మదిలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రాముఖ్యతతో, పోరాట పటిమ గుర్తుకు రావాల్సిందే. నిండైన రూపంలో దర్శనమిచ్చే తెలంగాణ తల్లి, ఆకుపచ్చ చీరలో శాంతి తత్వాన్ని చాటి చెబుతున్నారు. అంతేకాదు ఎడమ చేతిలో మొక్కజొన్న, వరి, జొన్న, సజ్జ కంకుల, కుడి చేతితో యావత్ తెలంగాణ ప్రజలకు అభయమిస్తున్నట్లు ఉన్న రూపం చూస్తే ముగ్ధులు కావాల్సిందే. అలాగే కొంగు చుట్టుకున్న తల్లి పోరాట పటిమను చాటిచెబుతూ.. శ్రామిక శక్తిని, మన సంస్కృతి సంప్రదాయాన్ని అద్దంపట్టేలా రూపం ఉండడం విశేషం.

## ప్రజలకు ఏం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు

మొదటి పేజీ తరువాయి



అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన అనంతరం ఈటల మాట్లాడారు. ఈ దేశంలో ఉత్పత్తి అయిన సమస్త సంపద.. సమస్త ప్రజల అవసరాలను తీర్చాలని చెప్పిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలని చెప్పారన్నారు. వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి ఆశయాలను గుర్తు చేసుకొని అమలు చేయడానికి కృషి చేయాలని కోరారు.
‘‘రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోంది. ప్రజలకు ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతాం. సీఎం రేవంత్‌రెడ్డి ఏం సాధించారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. హోదా, స్థాయి మరిచి ఆయన చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. కిషన్‌రెడ్డికి డీఎన్‌ఏ పరీక్ష జరగాలన్న వ్యాఖ్యలకు శిక్ష తప్పదు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించే సభకు ముఖ్య అతిథిగా భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరవుతారు’’ అని ఈటల రాజేందర్ చెప్పారు.

## పామాయిల్’కు ప్రాధాన్యమివ్వండి

**తెలంగాణ ముచ్చట్లు, కోదాడ :**

పామాయిల్ పంట లకు రైతులు ప్రాధా న్యమివ్వాలని వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కాపు గల్లు గ్రామంలో రూ .20కోట్ల అం చనాతో కాపుగల్లు నుంచి రెడ్లకుంట వరకు నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణ పనులకు మంత్రు లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులను సుసంపన్నం చెయ్యాలన్నది ప్రభుత్వ సంకల్ప మన్నారు. అందుకు అను గుణంగా రైతులు అవకాశం ఉన్న ప్రతిచోట పామాయిల్ తోటలు వేయాలని సూచించారు. పామాయిల్ పంటల సాగుకు రూ.51వేలు సబ్సిడీ అందించడంతో పాటు పండిన పంటను రైతు దగ్గరకు వచ్చి కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు చేసిన మూడు రోజులకే చెల్లింపులు ఉంటాయన్నారు. వరికి ఏడాదికి రెండుసార్లు కొనుగోళ్లు, చెల్లింపులు ఉంటే పామాయిల్ పంటకు ప్రతి నెల రెండుసార్లు ఉంటుందన్నారు. పామాయిల్ పంట వేసిన రైతులకు అంతర్ పంట వేసుకునే వెసులుబాటు ఉంటుందని, తద్వారా రైతులు రెండు రకాలుగా లబ్ధి పొందవచ్చన్నారు. ప్రభుత్వం రైతుల మేలు కోరుతోందని, రైతుల కోసం క్లిష్ట సమ యంలోనూ రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.7,625కోట్ల రైతు బంధు మొత్తాన్ని రైతుల ఖాతాలో జమ చేశామని, రూ.3000కోట్లు రైతు బీమా కు కేటాయించామన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి నుంచి రైతుభరోసా అందిస్తామన్నారు.

## హైదరాబాద్ బావర్చి బిర్యానీలో టాబ్లెట్లు..



మొదటి పేజీ తరువాయి

టాబ్లెట్ కవర్ ప్రత్యక్షమైంది. అది కూడా బిర్యానీ తింటుండగా టాబ్లెట్ స్ట్రాప్ కనిపించే సరికి కస్టమర్ షాక్ అయ్యారు. బిర్యానితో పాటు తాను మెడిసిన్‌ని కూడా తింటున్నాను అంటూ కస్టమర్ వీడియో తీశాడు. ఇది ఏ మెడిసినో చెప్పాలంటూ హోటల్ యాజమాన్యాన్ని నిలదీశారు. దీంతో యాజమాన్యం ఎలాంటి సమాధానం చెప్పకుండా కస్టమర్ పైనే రివర్స్ అటాక్ చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. మరోవైపు ఈ ఘటనపై నెటిజన్లు ఫైరవుతున్నారు. ఇక మీరు మారరా? నిర్లక్ష్యంగానే ఉంటారా అంటూ ప్రశ్నిస్తున్నారు. హోటల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను కోరుతున్నారు.
ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు కస్టమర్లు ఫిర్యాదు చేశారు. అయితే ఇటీవల ఇదే హోటల్‌లో చోటు చేసుకున్న ఇది రెండో ఘటన. పది రోజుల క్రితం.. ఇదే బావర్చి హోటల్లో బిర్యానీలో సిగరెట్ పీకలు ప్రత్యక్షమైనాయి. ఈ విషయాన్ని హోటల్ యాజమాన్యం దృష్టికి కస్టమర్లు తీసుకెవెళ్లినా పట్టించుకోలేది తెలుస్తోంది. ఇదే విషయంపై ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు సైతం ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తోంది. మరోవైపు బంజారాహిల్స్‌లోని బిర్యానీ వాలా హోటల్‌లో రిసెంట్ గా బొద్దింక ప్రత్యక్షమైంది. దీనిపై హోటల్ యాజమాన్యాన్ని కస్టమర్లు ప్రశ్నించారు. దీంతో వారు ఆగ్రహం వ్యక్తం చేయడంతో.. ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రముఖ హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు వరుస దాడులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కుళ్లిన మాంసం, గడువు తీరిన కారం, మషాళా ప్యాకెట్ల వినియోగిస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించి.. ఆయా హోటళ్ల యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు.. చేస్తున్నారు. ఇన్ని జరుగుతున్నా హోటల్ యజమానులు అయితే తమ నిర్లక్ష్య ధోరణిని మాత్రం వీడడం లేదు. అయితే హైదరాబాద్ లోని హోటళ్లపై GHMC, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు ఎన్ని రెయిడ్స్ నిర్వహించినా.. కొన్ని హోటల్స్ బుద్ధి మాత్రం మారడం లేదు. దీంతో వరుస ఘటనలపై నెటిజన్లు, నగరవాసులు ఫైరవుతున్నారు. ఇక మీరు మారరా? నిర్లక్ష్యంగానే ఉంటారా అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. హోటల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే ఘటనలు జరగడం, రీపిట్ అవ్వడం కామాన్ అవుతున్నాయి తప్పా...సరైనా యాక్షన్ తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైన అధికారులు మత్తు వదిలి...హోటల్స్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేద్దాం.

## రానున్న మూడు రోజులుతెలంగాణలో తేలికపాటి వర్షాలు



- ఎలాంటి హెచ్చరికలు జారీ చేయని వాతావరణ శాఖ
- కొన్ని జిల్లాల్లో రేపు ఉదయం పొగమంచు ఏర్పడవచ్చని వెల్లడి
- వచ్చే వారం రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో మార్పు ఉండదన్న వాతావరణ శాఖ
- తెలంగాణలో రానున్న మూడు రోజులు తేలికపాటి వర్షా లు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

రేపు రాష్ట్రంలోని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఆ తర్వాత రెండు రోజులు కూడా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా రేపు ఉదయం పొగమంచు ఏర్పడే అవకాశముందని వెల్లడించింది.వచ్చే వారం రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని వెల్లడించింది

## దళితబంధు అడిగితే కేసులు పెడుతున్నారు..

మొదటి పేజీ తరువాయి



కేటీఆర్ మండిపడ్డారు. దళితబంధు డిమాండ్ చేస్తున్న వారిపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. అంబేద్కర్ ను కాంగ్రెస్ అవమానిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తోంది బీఆర్ఎస్ నేతలను కాదని... అంబేద్కర్ ను అని అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.తమ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించామని కేటీఆర్ చెప్పారు. నగర నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని చెప్పారు. దళతబంధును తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామని చెప్పారని... ఇప్పుడు దాని ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు.

## ప్రజలు సంతోషంగా ఉన్నందునే ప్రభుత్వం పండగ నిర్వహిస్తోంది



మొదటి పేజీ తరువాయి

హాజరుకావాలని సీఎం కేసీఆర్‌ను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. కేటీఆర్ అహంకార ధోరణి బయటపడిందని, ఆయన చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ కౌంటర్ ఇస్తుందని మహేష్ గౌడ్ తెలిపారు. “తెలంగాణ విగ్రహం లేదా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఉంచే విషయంలో వారి అసలైన అభిప్రాయాలను ప్రజలకు తెలియజేయాలి. మేము అధికారంలోకి వచ్చాక తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే విధంగా విగ్రహాలను పునస్థాపించుతాం” అని అన్నారు. కేటీఆర్‌పై విమర్శలు చేస్తూ, “ప్రజాధనాన్ని కాజేసిన మీలాంటి వారిని ప్రజలు తిరిగి ఎలా నమ్ముతారో చెప్పండి,” అని ప్రశ్నించారు.మహేష్ గౌడ్ గాంధీ కుటుంబం త్యాగాలను గుర్తు చేస్తూ, కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించారు. “గాంధీ కుటుంబం దేశానికి సర్వసంపదను త్యాగం చేసింది. కానీ కేసీఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సంపదను దోచుకుంది,” అని అన్నారు. కేసీఆర్ కుటుంబం భూములు, నిధులు దోచుకుని, ప్రజల హక్కులను హరించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ నిర్బంధ పాలనపై విమర్శలు చేస్తూ, ధర్నాచౌక్‌ను ఎత్తివేసి, ప్రతిపక్ష నాయకుల స్వేచ్ఛను హరించారని మహేష్‌గౌడ్ అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్వేచ్ఛను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతల అరెస్టు డ్రామాలు ప్రజలను తప్పుదారి పట్టించడానికి మాత్రమేనని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి విధుల్లో ఉన్న పోలీసులను అడ్డుకుంటే చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు.
హరీశ్ రావుపై కేసులు నమోదవడం బీఆర్ఎస్ దోపిడీకి ప్రత్యక్ష సాక్ష్యం అని మహేష్‌గౌడ్ అన్నారు. “మీ పదేళ్ల నిరంకుశ పాలనకు ప్రజలు ఈసారి ముగింపు పలుకుతారు. బీఆర్ఎస్ నాయకులు పగడికలలు మానుకొని వాస్తవాలను అంగీకరించాలి,” అని సూచించారు. మహేష్‌గౌడ్ తమ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దృఢంగా నిలుస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలనను మరింత బలపరుస్తుందని అన్నారు.

## నాడు బీఆర్ఎస్ ఉద్యోగ వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది

మొదటి పేజీ తరువాయి




ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పు చేశారు. 64516 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామన్నారు. 24 వేల కోట్లు క్యాపిటల్ ఎక్స్ పెండించర్ అని, 61,194 కోట్లు సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నామన్నారు భట్టి విక్రమార్క. తెచ్చుకున్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ గాలికి వదిలేసిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశామని, రాబోయే రోజుల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను upsc మారిదిగా మారుస్తామన్నార భట్టి విక్రమార్క. ఇది ప్రజా విజయం. మేము ఏ విషయం దాచలేదు. అన్నింటికీ శ్వేతపత్రం విడుదల చేసామన్నారు.
అంతేకాకుండా..’విద్యుత్ శాఖపై సోషల్ మీడియాలో అవాస్తవాలు విచ్చలవిడిగా ప్రచారం చేస్తే ప్రజలు తిప్పి కొట్టారు. 2024లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 15623 మెగావాట్లు. 2020 నాటికి 22448 మెగావాట్లకు పెరిగే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ఇంకా పీక్ డిమాండ్ పెరుగుతుంది. అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసాం. గతానికంటే డిమాండ్ పెరిగినా నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ ను సరఫరా చేశాం. మార్చి8న 2024లో 15624 మెగావాట్ల గరిష్ట డిమాండ్ వచ్చింది. గ్రీన్ ఎనర్జీ పై ప్రభుత్వం దృష్టి పెట్టింది. 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన. 2035 నాటికి 40 వేల మెగావాట్ల హరిత ఇంధనం ఇవ్వడానికి ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. రాబోయే రోజుల్లో కొత్త విద్యుత్ పాలసీ తీసుకు వస్తాం..’ అని భట్టి విక్రమార్క వెల్లడించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక



# సాయంపైనే అందరి చూపు

- నేటి నుంచి తమిళనాడు, పుదుచ్చేరిలలో పర్యటించనున్న కేంద్ర బృందాలు
- వరద నష్టాల అంచనాలపై ప్రభుత్వాల నివేదికల్లో వ్యత్యాసాలు

తెలంగాణ ముచ్చట్లు, చెన్నై:

ఫెయింజల్ తుపాను ప్రభావంపై ఈనెల 2న ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖను ప్రధాని నరేంద్రమోదీకి పంపారు. రూ.2వేల కోట్లను అత్యవసర ఉపశమన సాయంగా కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, ప్రత్యేక బృందాన్ని తుపాను ప్రభావ ప్రాంతాల్లో నష్టాల అంచనాకు పంపాలని కోరారు. మరోవైపు ఈనెల 6వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు వచ్చిన వివరాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన నివేదికపై కేంద్రం పలు అనుమానాలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇటు రాష్ట్ర నివేదికకు, అటు కేంద్ర నివేదికకు మధ్య కొన్ని విషయాల్లో వైరుధ్యాలున్నట్లు ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సాయంపై ఆందోళనకర పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఈ తరహా అనుమానాలకు గత అనుభవాలు కారణమని డీఎంకే ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. 2023లో తూత్తుకుడి, తిరునెల్వేలి, కన్నియాకుమరి తదితర జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు, వరదలు అక్కడి ప్రాంతాల్ని అతలాకుతలం చేశాయి. రాష్ట్రంలో వరద పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని, అత్యవసరంగా రూ.6వేల కోట్ల సాయాన్ని ప్రకటించాలని ముఖ్యమంత్రి స్టాలిన్ అప్పట్లో ప్రధానికి విన్నవించారు. అలాంటి పరిస్థితుల్లో సైతం కేంద్రం సాయం చేయలేదని, బడ్జెట్లోనూ వరదసాయం ప్రకటించలేదని డీఎంకే ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. ఈసారి అలాంటి అన్యాయం చేయరనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**మృతులు ఎందరు?**

వర్షం, వరద ప్రభావాలతో రాష్ట్రవ్యాప్తంగా 28మంది చనిపోయినట్లు అంచనాలున్నాయి. తిరువణ్ణామలై వావుసిలో కొండచరియలు విరిగి పడి 7గురు కుటుంబీకులు చనిపోగా మిగిలిన 21 మంది రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మరణించినట్లు చెబుతున్నారు. గోడ కూలి, విద్యుదాఘాతం, పిడుగుపడి ప్రాణాలు కోల్పోయినవారు కూడా ఉన్నారు. 8 మంది గాయపడినట్లు కూడా చెబుతున్నారు. వరదతో రాష్ట్రంలోని 14 జిల్లాలు ప్రభావానికి గురయ్యాయనేది రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. మృతుల విషయంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నివేదికల్లో తేడాలున్నాయి. రాష్ట్ర నివేదికలో 12 మందే ఉండగా, కేంద్ర నివేదికలో 26మంది ఉన్నారు. దీనిపైనా చర్చ నడిచే అవకాశముంది.


**నివేదికల్లో వ్యత్యాసం ఇలా..**

కేంద్ర హోంశాఖ రూపొందించిన నివేదికలో తమిళనాడులో 2,294 గృహాలు, 2.5 లక్షల మంది మాత్రమే బాధితులుగా ఉన్నటు వెల్లడిస్తున్నారు. ఈ సంఖ్యపై అంతర్గతంగా మథనం నడుస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన నివేదిక ప్రకారం.. 69లక్షల కుటుంబాలు వరద బారినపడ్డాయి. 1.5 కోట్ల మంది బాధితులుగా ఉన్నట్లు పేర్కొన్నారు.మరోవైపు వ్యవసాయ నష్టంపైనా వైరుధ్యాలు కనిపిస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వ నివేదికలో వ్యవసాయ, ఉద్యానపంటలు 2,11,139 హెక్టార్లలో దెబ్బతిన్నట్లు చెప్పగా.. కేంద్ర హోంశాఖ మాత్రం 17,905 హెక్టార్లలో మాత్రం నష్టం వాటిల్లినట్లు అంచనాలు వేశారు. కేంద్ర నివేదికతో పోల్చితే రాష్ట్ర నివేదికలోని నష్టం 11.79 రెట్లు ఎక్కువగా ఉండటంతో తీవ్ర చర్చ నడుస్తోంది.ధ్వంసమైన, తెగి కొట్టుకుపోయిన రోడ్ల పరంగా చూస్తే.. రాష్ట్ర హైవేలు 403 కి.మీ. మేర నష్టం జరిగినట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ చెప్పగా.. కేంద్ర ప్రభుత్వం మాత్రం 9,576కి.మీ మేర నష్టం జరిగినట్లు అంచనాలు వేసింది. ఈ రెండు నివేదికల మధ్య 23.76 రెట్లు తేడా ఉండటం గమినించాల్సిన విషయం.

**భరోసాపైనే దృష్టంతా!**

**కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో 3 ప్రత్యేక బృందాలు వరద నష్ట అంచనాకు తమిళనాడులో పర్యటించనున్నాయి. ఇందులో కొంతమంది ఇదివరకే చెన్నై చేరగా.. మరికొందరు శుక్రవారం సాయంత్రం వచ్చి ప్రభుత్వంతో చర్చించనున్నారు. దిల్లీనుంచి వచ్చిన అధికారులు పలు బృందాలుగా విడిపోయి తమిళనాడు, పుదుచ్చేరిలో పర్యటించనున్నారు. 7, 8 తేదీల్లో తమిళనాడు జిల్లాల్లో కొందరు, 7 నుంచి 9వ తేదీ మధ్య పుదుచ్చేరిలో మరికొందరు పర్యటించనున్నారు. మరోవైపు పుదుచ్చేరిలో 2.85 లక్షల మంది వరద బాధితులుగా తేలినట్లు కేంద్ర ప్రభుత్వ నివేదికలో ఉన్నట్లు చెబుతున్నారు. ఇక్కడ 37 ఇళ్లు దెబ్బతినగా, 200 గుడిసెలు నీటిలో కలిసిపోయాయి.**

# శ్వేతసౌధం క్రిప్టో జార్‌గా 'పేపాల్ మాఫియా' సభ్యుడు..!



తెలంగాణ ముచ్చట్లు, డెస్క్:

ఓ పక్క బిట్‌కాయిన్ విలువ లక్ష డాలర్లు దాటగా.. మరోవైపు కృత్రిమ మేధ, క్రిప్టో కరెన్సీలకు జార్‌గా పేపాల్ మాజీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డేవిడ్ శాక్స్‌ను ట్రంప్ నియమించారు. ట్రంప్ కార్యవర్గంలో ఈ పదవిని సరికొత్తగా సృష్టించారు. ఏఐ, క్రిప్టో అంశాలపై ఆయన దేశాధ్యక్షుడికి సలహాలు ఇస్తారని ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. అమెరికా భవిష్యత్తుకు సంబంధించి ఈ రెండు అంశాలు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. ''పెద్ద టెక్ కంపెనీలు పక్షపాత ధోరణులను కట్టడి చేసి వారి వాక్‌స్వేచ్ఛను కాపాడతారు'' అని పేర్కొన్నారు. దీంతోపాటు అధ్యక్షుడి సైన్స్ అండ్ టెక్ కౌన్సిల్‌ను కూడా డేవిడ్ నడిపిస్తారని ట్రంప్ తెలిపారు. డేవిడ్ శాక్స్ నూతన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌కు అత్యంత బలమైన మద్దతుదారు. తన పాడ్‌కాస్ట్‌లకు కూడా వాన్స్ ఆహ్వానించాడు.

**ఏమిటీ పేపాల్ మాఫియా..?**

డేవిడ్ వందల కోట్ల డాలర్లకు అధిపతి. అతడు ఫార్చ్యూన్ పత్రిక ప్రచురించిన ప్రముఖ 'పేపాల్ మాఫియా' ఫొటోలో సభ్యుడు. సాధారణంగా చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన 'పేపాల్' సంస్థలో వ్యవస్థాపకులు, అందులో మొదటినుంచి పనిచేసిన కీలక ఉద్యోగులను పేపాల్ మాఫియాగా వ్యవహరిస్తారు. ఈ బృందంలో ఎలాన్ మస్క్, పీటర్ థేల్ వంటి ప్రతిభావంతులు కూడా ఉన్నారు. ఈ బృందంలోని వారు తర్వాత పలు టెక్ కంపెనీలను ఆరంభించి సిలికాన్ వ్యాలీ ముఖ చిత్రాన్నే మార్చేశారు. అమెరికాలోని శక్తిమంతమైన వ్యక్తుల్లో వీరు ఒకరు.

2002లో ఈబే సంస్థ పేపాల్‌ను కొనుగోలు చేశాక.. డేవిడ్ మరిన్ని టెక్ కంపెనీలను ఏర్పాటుచేశారు. దీనిలో యమ్మర్ కూడా ఒకటి. దీనిని ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేసింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ అధిపతి ఎలాన్ మస్క్‌తో శాక్స్‌కు మంచి స్నేహబంధం ఉంది.

**పని ప్రారంభించిన మస్క్**

గురువారం మస్క్ కీలక చట్టసభ సభ్యులతో భేటీ అయ్యారు. ప్రభుత్వ వృథా వ్యయాలను కట్టడి చేయడంపై ఆయన వారితో చర్చలు జరిపారు. అమెరికా ప్రభుత్వం చేస్తున్న 2 ట్రిలియన్ డాలర్ల అనవసర ఖర్చును తాను తగ్గిస్తానని ట్రంప్ ఎన్నికల్లో వాగ్దానం చేశారు. ఈ బాధ్యతలను ఎన్నికల అనంతరం మస్క్, వివేక్ రామస్వామిలకు అప్పగించిన విషయం తెలిసిందే.

# విద్యార్థులు ఆందోళన చెందొద్దు

తెలంగాణ ముచ్చట్లు, దేవరకొండ:


జ్వరం కారణంగానే ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గుర య్యారని, మిగిలిన విద్యార్థులు ఆందోళన చెందవద్దని, తహ సీల్దార్ సంతోష్ కిరణ్ సూచించారు. దేవరకొండ పట్టణ శివారులోని పెంచికల్‌పహడ్ మోడల్‌స్కూల్‌ను సీఐ నర్సింహులు, ఎంఈవో మాతృనాయక్‌తో కలిసి శుక్ర వారం సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో రమణ, టి.బుచ్చిరెడ్డి, ఎస్ఆర్. కనకచారి, విజేంద ర్‌రెడ్డి, జంగయ్య, హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

డిండి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు పోషక విలువలు ఉన్న నాణ్యమైన భోజనం అందించాలని ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ శైలిమ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. పరిశుభ్రతను పాటించి ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలని సూచించారు. ఆమె వెంట హెల్త్ అసిస్టెంట్ ప్రదీప్, ఏఎన్ఎం రుక్సాన, ప్రిన్సిపల్ శిరీష ఉన్నారు.

# నేను అడిగితేనే శిందే అంగీకరించారు: ఫడణవీస్

తెలంగాణ ముచ్చట్లు,ముంబయి:



భాజపా సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ నేతృత్వంలో మహారాష్ట్ర లో మహాయుతి ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆయన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తాను అడిగితేనే ఉప ముఖ్యమంత్రిగా ఉండేందుకు మాజీ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే అంగీకరించారని ఆయన పేర్కొన్నారు. 'ఎన్నికల్లో విజయం తర్వాత జరిగిన మహాయుతి తొలి సమావేశంలో సీఎం అభ్యర్థి భాజపా నుంచి ఉండేందుకు ఏక్‌నాథ్ శిందే అంగీకరించారు. అయితే, శిందే ప్రభుత్వంలో భాగం కాకూడదని, మహాయుతి కూటమి సజావుగా సాగేందుకు నేతృత్వం వహిస్తే చాలని శివసేనలోని ఓ వర్గం భావించింది. తమ పార్టీ నుంచి సీఎం కావాలని శివసేన నాయకులు కోరుకున్నారు. వ్యక్తిగతంగా శిందేతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. ప్రమాణస్వీకారోత్సవానికి రెండు రోజుల ముందే నేను శిందేతో భేటీ అయ్యాను.

అప్పుడే ఆయన ఉప ముఖ్యమంత్రిగా ఉండేందుకు అంగీకరించారు' అని ఫడణవీస్ పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 230 స్థానాల్లో మహాయుతి కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే సీఎం ఎవరనే అంశంపై కూటమి నేతల మధ్య తీవ్రమైన చర్చలు జరిగాయి. భాజపా సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడణవీస్‌కే ఆ బాధ్యతలు కట్టబెట్టనున్నట్లు అందరూ ఊహించారు. అందుకుతగ్గట్టుగానే భాజపా కోర్ కమిటీ సమావేశంలో ఫడణవీస్ పేరును ప్రతిపాదించగా.. అంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. మరోవైపు రెండున్నరేళ్ల పాటు సీఎం పదవిలో కొనసాగిన శిందే.. డిప్యూటీ సీఎం బాధ్యతలను తీసుకునేందుకు నిరాకరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకునేందుకు శిందే అంగీకరించడంతో ఆ ఊహాగానాలకు చెక్ పడింది. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రిగా ఫడణవీస్, శివసేన అధినేత ఏక్‌నాథ్ శిందే, ఎన్సీపీ అగ్రనేత అజిత్‌పవార్‌లు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.



# మలక్‌పేట్ మెట్రో స్టేషన్ పార్కింగ్ వాహనాలు భస్మీపటలం

తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :

హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనాలు దగ్ధం అయ్యాయి. మంటల బారిన పడి బూడిద అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు.మలక్‌పేట్ మెట్రో స్టేషన్ పార్కింగ్ స్థలంలో కొద్దిసేపటి కిందటే ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. మెట్రో స్టేషన్ కింద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లో అగ్నికీలలు వ్యాపించాయి. అక్కడ పార్క్ చేసిన అయిదారు బైక్‌లు మాడి మసి అయ్యాయి. దట్టమైన పొగ ఆ ప్రదేశం మొత్తం ఆవరించింది. ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకోవడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

తొలుత దట్టమైన పొగ వెలువడిందక్కడి నుంచి ఆ తరువాత ఒక్కసారిగా భగ్గుమంటూ అగ్నికీలలు చెలరేగాయి. చూస్తుండగానే క్షణాల్లో వ్యాప్తి చెందాయి. అక్కడ పార్క్ చేసి ఉంచి ద్విచక్ర వాహనాలకు అంటుకున్నాయి. భగభగమంటూ మండిపోయాయా బైక్‌లన్నీ కూడా. ఘాటు వాసన వెలువడింది. మెట్రో స్టేషన్‌లో ఉన్న ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. దీన్ని చూసిన వెంటనే స్థానికులు, అటుగా వెళ్తోన్న వాహనదారులు అప్రమత్తం అయ్యారు. మలక్‌పేట్ అగ్నిమాపక రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బందికి ఈ విషయాన్ని తెలియజేశారు. మెట్రో రైల్వే స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు.మంటలను ఆర్పడానికి సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈ ఘటనతో మలక్‌పేట్ దిల్‌సుఖ్‌నగర్ మార్గంలో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. వాహనాలు ఎటూ కదల్లేని పరిస్థితి ఏర్పడింది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే ఆర్టీసీ, ఇతర ప్రైవేటు బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ట్రాఫిక్ కానిస్టేబుళ్లు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంలో నిమగ్నం అయ్యారు.

# మంత్రి హామీతో రేపటి నుండి జరపతలపెట్టిన ఆటో కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ

- రేపటి నుండి జరిగే ఆటో కార్మికుల సమ్మె
- మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీతో తాత్కాలికంగా విరమణ
- కూనంనేని సాంబశివరావు సమక్షంలో ప్రకటన



తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :

రేపటి నుండి జరిగే ఆటో కార్మికుల సమ్మెను మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీతో తాత్కాలికంగా విరమణ చేస్తున్నట్లు ఆటో యూనియన్ జెఏసి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో ఈ రోజు హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ జెఏసి వారు సాంబశివరావును కలిసి వారు పలు డిమాండ్లను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించాలి వారు కోరారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 10వ తేదీ లోపు ఆటో యూనియన్‌లతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని సాంబశివరావు తెలిపారు.

ఈ చర్చలలో ప్రజాప్రతినిధులుగా కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ కోదండరామ్ పాల్గొంటారని, ఆటో యూనియన్ జెఏసి నుండి ఆటో యూనియన్ సంఘాల నాయకులు పాల్గొని సామరస్యపూరిత వాతావరంలో చర్చలు జరుపుకొంటామని కూనంనేని సాంబశివరావు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆటో యూనియన్‌ల సమస్యలు అనేకం వున్నా వాటిలో కొన్నింటికైన పరిష్కారం లభిస్తున్నదని వారు ఆశభావం వ్యక్తం చేశారు. అవసరమైతే సమస్యల పరిష్కారానికి అవసరమైతే ముఖ్యమంత్రి దగ్గరికి కూడా వెళ్ళి చర్చలు జరుపుతామని సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆటో కార్మికులు మహాలక్ష్మి పథకాన్ని తీసివేయాలని కోరడం లేదని, కాని వారికి సంవత్సరానికి రూ. 15000 ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, వారి సంక్షేమార్థం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తదితర హామీలను పూర్తి చేయాలని సాంబశివరావు తెలిపారు.

# హేమంత్ సోరెన్ కొలువులో పదవుల కేటాయింపులు



తెలంగాణ ముచ్చట్లు,జార్ఖండ్:

జార్ఖండ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయింది. సీఎం హేమంత్ సోరెన్ తన ప్రభుత్వంలో కొత్త మంత్రులను ఏర్పాటు చేసుకున్నారు. మొత్తం 11 మంది మంత్రులకు పదవులను ఇచ్చిన హేమంత్ సోరెన్ కీలకమైన హోమ్‌శాఖను మాత్ర తన దగ్గరే ఉంచుకున్నారు. హేమంత్ సోరేన్ టీంలో మొత్తం 11 మంది ఎమ్మెల్యేలు ఉండగా.. జేఎంఎం కు చెందిన ఆరుగురు, కాంగ్రెస్ నుంచి నలుగురు, ఆర్జేడీ నుంచి ఒకరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.కాంగ్రెస్, జేఎంఎం ఎమ్మెల్యేలకు పదవులు..

కాంగ్రెస్ ఎమ్మెల్యే రాధాకృష్ణ కిషోర్ కు ఆర్థిక, వాణిజ్య పన్నుల , ప్రణాళిక అభివృద్ధి శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖలు ఇచ్చారు. జేఎంఎం ఎమ్మెల్యే దీపక్ బీరువా కు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, భూసంస్కరణలు, రవాణా శాఖ కేటాయించారు. ఇదే పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యే చమ్ర లిండాకు షెడ్యూల్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు, వెనక బడిన తరగతుల శాఖలు ఇచ్చారు. ఇక ఆర్జేడీ కి చెందిన సంజయ్ ప్రసాద్ యాదవ్ కు పరిశ్రమలు, కార్మిక శాఖ, ప్రణాళిక, శిక్షణ నైపుణ్యాభివృద్ధి శాఖ, కాంగ్రెస్ కు చెందిన మరో ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారీకి ఆరోగ్యం, వైద్య విద్య కుటుంబ సంక్షేమ శాఖతోపాటు ఆహారం, ప్రజాపంపిణీ , వినియోగదారులు వ్యవహారాల , విపత్తు నిర్వహణ శాఖ కేటాయించారు. అలాగే రాందాస్ సోరేన్ కు పాఠశాల విద్య, అక్షరాస్యత, రిజిస్ట్రేషన్ శాఖ కేటాయించారు. హఫీజుల్ హసన్ కు జలవనరులు, మైనార్టీ సంక్షేమ శాఖలను కేటాయించారు. మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే దీపికా పాంగే సింగ్ కు పంచాయతీరాజ్, గ్రామీణ పనులు, గ్రామీణాభివృద్ధి శాఖలను అప్పగించారు. జేఎంఎం ఎమ్మెల్యే సుదివ్యయకుమార్ కు పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, ఉన్నత, సాంకేతిక విద్య, పర్యాటకం, కళా సంస్కృతి, క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ లను ఇచ్చారు. ఇక కాంగ్రెస్ కు చెందిన మరో ఎమ్మెల్యే శిల్పి నేహా టిర్కీకి వ్యవసాయం,పశుసంవర్ధక, సహకార శాఖలను కేటాయించారు. మరవైపు కేబినెట్ సెక్రటేరియట్, సిబ్బంది పరిపాలనా సంస్కరణలు , అధికార భాష, రోడ్ల నిర్మాణం, భవన నిర్మాణ శాఖలను మాత్రం ఇంకా ఎవరికీ కేటాయించలేదు.

# సమగ్రాభివృద్ధి కి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వం

- అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ కొండ సురేఖ కోటి 23 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- కమ్యూనిటీ హాల్ కు స్థలాన్ని దానం చేసిన కుటుంబసభ్యులను అభినందించిన మంత్రి









**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర రెండవ రాజధానిగా వరంగల్ నగర సమగ్రాభివృద్ధి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ పేర్కొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 38 వ డివిజన్ పడమర కోటలో జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో కోటి 23 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శుక్రవారం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేల తో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ శంకుస్థాపనలు చేశారు. పడమర కోటలోని 38వ డివిజన్ లో మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించే మహిళా కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి, 23 లక్షల రూపాయల వ్యయంతో మహిళల కమ్యూనిటీ హాల్ మిగిలిన పనులకు, లక్షల రూపాయల వ్యయంతో పడమర మధ్య కోటలో సీసీ రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి, రూ.20 లక్షల వ్యయంతో ఖిలా వరంగల్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ సమగ్ర అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నగర సమగ్ర అభివృద్ధికి 6 వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని మంత్రి గుర్తు చేశారు. గతంలో తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఈ డివిజన్ కు రోడ్లు డ్రైన్లు నిర్మించామన్నారు. 38 వ డివిజన్ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరుకు కృషి చేస్తామని మంత్రి అన్నారు.ఈ కమ్యూనిటీ హాల్ ను కుల మతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉంటూ ఈ కమ్యూనిటీ హాల్ శుభకార్యాలకు ఉపయోగించుకోవాలని తెలిపారు. అవసరం మేరకు మహిళా సమైక్య సభ్యుల సహాయ సహకారాలు అందించేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు మంత్రి సూచించారు. కమ్యూనిటీ హాల్ కు స్థలాన్ని దానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించిన మంత్రి వారి సూచనల మేరకు కమ్యూనిటీ హాల్ కు వారి కుటుంబసభ్యుల సూచన మేరకు పేరు నిర్ణయించాలని అధికారులకు సూచించారు.నగర మేయర్ మాట్లాడుతూ రెండు నెలల క్రితం మంత్రి ఈ ప్రాంతం లో పర్యటించిన తరుణం లో ఇచ్చిన హామీ మేరకు సుమారు రూ. 75 లక్షల మంజూరు చేశారని బడుగు బలహీన వర్గాలకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయుక్తం అని అన్ని వర్గాలు కులాల వారికి అందుబాటులో ఉండేలా చూడాలని హాల్ నిర్మాణానికి ఉచితం గా స్థలాన్ని అందజేసిన దాతల కుటుంబసభ్యుల దాతృత్వాన్ని మేయర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమ దామోదర్ యాదవ్ బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర తో పాటు కమ్యూనిటీ హాల్ స్థల దాత గద్దల రమేష్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## ఆర్సీపురంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్

**రామచంద్రాపురం, తెలంగాణ ముచ్చట్లు:**

సినీతార శ్రీలీల ఆర్సీపురం సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో సందడి చేసింది. ఆర్సీపురంలోని జాతీయ రహదారిని ఆనుకొని నూతనంగా ఏర్పాటు చేసిన 37వ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ హీరోయిన్ శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరైంది. ముందుగా ఆమెకు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమానులు వెంకటేశ్వర్లు, రాజమౌళి స్వాగతం పలికారు. అనంతరం, ఎండీ వెంకటేశ్వర్లుతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి హీరోయిన్ శ్రీలీల షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం షాపింగ్ మాల్‌లో కలియతిరుగుతూ ఫస్ట్, సెకండ్ తదితర ఫ్లోర్‌లకు వెళ్లి సందర్శించారు.ఆ తర్వాత గ్రౌండ్ ఫ్లోర్‌లోని సారీ కౌంటర్ వద్దకు వచ్చారు. సౌత్ ఇండియాకు సంబంధించిన చీరలను మీడియా ముందు ఆవిష్కరించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, స్థానికులకు సంస్థ డైరెక్టర్లు అయిన సురేశ్ సీర్ణ, అభినయ్, రాకేశ్, కేశవ్‌లు స్వాగతం పలికారు. డైరెక్టర్ సురేశ్ మాట్లాడుతూ, బీహెచ్ఈఎల్, రామచంద్రాపురం వాసులు కోరుకునే నాణ్యతకు, నవ్యత్వానికి పెద్ద పీట వేశామన్నారు. డైరెక్టర్ అభినయ్ మాట్లాడుతూ, పర్వదినాలకు, భారతీయ సంప్రదాయ కలెక్షన్లకు తమ షోరూమ్ విశేషమైన కేంద్రంగా నిలుస్తుందన్నారు.మరో డైరెక్టర్ రాకేశ్ మాట్లాడుతూ, తమ షోరూమ్ అన్ని రకాల వస్త్రాలకు ధరల్లోనూ, నాణ్యతలోనూ వస్త్ర ప్రియుల అభిరుచులను ప్రతిబింబిస్తున్నదన్నారు. ఇంకా డైరెక్టర్ కేశవ్ మాట్లాడుతూ, వైవిధ్యభరితమైన వస్త్రాలను కోరుకునే కొనుగోలుదారులు అతి పెద్ద సంఖ్యలో ప్రతి వెరైటీని అందించేందుకు తాము ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా శ్రీలీల మాట్లాడుతూ, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 37వ బ్రాంచ్‌ని ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉన్నదని, మున్ముందు సౌత్ ఇండియా మాల్స్ ప్యాన్ ఇండియాకి ఎదగాలని ఆకాంక్షించారు.సౌత్ ఇండియాలో సరసమైన ధరలకే వినియోగదారులు షాపింగ్ చేయవచ్చని, పండుగలు, శుభకార్యాలకు సౌత్ ఇండియాలోనే షాపింగ్ చేయాలన్నారు. అక్కడి నుంచి మాల్ బయట ఏర్పాటు చేసిన స్టేజి వద్దకు వచ్చి అభిమానులతో మాట్లాడి వారిలో జోష్‌నింపారు. అభిమానులను ఉత్సాహపర్చుతూ మాట్లాడారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌ని ఆదరించాలన్నారు. అందాల తారను వారి ఫోన్‌లల్లో బంధించేందుకు అభిమానులు ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. అవకాశం దొరికిన వారు ఆమెతో సెల్ఫీలు దిగారు. ఇదిలా వుంటే ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ఇన్‌స్పెక్టర్ జగన్నాథ్ నేతృత్వంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పా నగేశ్, ఎస్సై రామకృష్ణ, షాపింగ్ మాల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## డైలీ సీరియల్‌లా.. చెరువుల హద్దుల నిర్ధారణను సాగదీస్తున్న హెచ్‌ఎండీఏ

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు**

హెచ్‌ఎండీఏ పరిధిలో చెరువులు, కుంటల ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్ నిర్ధారణ డైలీ సీరియల్‌లా మారింది. ఓవైపు చెరువుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రచారం చేసుకుంటుంటే… మరోవైపు చెరువుల పరిరక్షణలో కీలకమైన హద్దుల నిర్ధారణ ఏడాది కాలంగా సాగుతూనే ఉంది. మొత్తం 3500కు పైగా ఉన్న చెరువుల్లో కనీసం 30 శాతం చెరువులకు కూడా హద్దులను గుర్తించలేకపోయారు. హెచ్‌ఎండీఏ పరిధిలో చెరువుల హద్దుల గుర్తింపు ప్రక్రియను లేక్ విభాగం అధికారులు సాగదీస్తున్నారు. గడిచిన నాలుగు నెలలుగా గడువు పొడిగించాలని కోరుతున్నారే తప్ప.. హైకోర్టు నిర్దేశించిన గడువులోగా అన్ని చెరువులకు హద్దులు, బఫర్ జోన్, ఎఫ్టీఎల్‌ను మాత్రం గుర్తించడం లేదు.

**లేక్‌సిటీగా పేరొందిన నగరం..**

లేక్ సిటీగా పేరుగాంచిన హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణ ప్రక్రియ టైం ల్యాప్స్ కార్యక్రమంలా మారిపోతున్నది. గడిచిన కొన్నేండ్లుగా ఈ వ్యవహారం నడుస్తూనే ఉన్నది. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలతో సమన్వయంలో చేసుకోవడం హెచ్‌ఎండీఏ విఫలమవుతుండటంతో.. చెరువుల హద్దుల నిర్ధారణ తీవ్ర జాప్యం జరుగుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా చెరువుల పరిరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలతో ఊదరగొడుతున్న తరుణంలో…. అధికారుల పనితీరు కూడా అందుకు తగినట్లుగానే ఉన్నదనే విమర్శలొస్తున్నాయి. హెచ్‌ఎండీఏలోని లేక్ విభాగం ఈ చెరువులకు సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షిస్తుండగా… జవసత్వాలు లేకుండా నత్తనడకన ఈ ప్రక్రియ నడుస్తోంది.

**నాలుగు నెలలుగా 570 చెరువులే..**

మొత్తం హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న 3500కు పైగా చెరువులకు డిసెంబర్ 30లోగా హద్దులను నిర్ధారించాలని ఇటీవలే హైకోర్టు ఆదేశించింది. కానీ ఈ వ్యవహారంలో హెచ్‌ఎండీఏ లేక్ విభాగం నిర్లక్ష్యం హద్దుల నిర్ధారణ పూర్తి కావడం లేదు. మొత్తం చెరువుల్లో 2700 చెరువులకు మాత్రమే హద్దుల నిర్ధారణ చేసి ప్రాథమిక నివేదిక రూపొందించగా, కేవలం 570 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ జారీ చేసినట్లు హెచ్‌ఎండీఏ వెల్లడించింది. ఈ క్రమంలో దాదాపు మూడు వేల చెరువులకు హద్దులను నిర్ధారిస్తూ ఫైనల్ నోటిఫికేషన్ చేయాల్సి ఉంది.



## తనఖా రహిత రుణ పరిమితి 2 లక్షలకు పెంపు

**ముంబై, తెలంగాణ ముచ్చట్లు:**

చిన్న, సన్నకారు రైతులకు రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) తీపి కబురు అందించింది. తనఖా రహిత రుణ పరిమితిని రూ.2 లక్షలకు పెంచుతున్నట్టు శుక్రవారం ప్రకటించింది. పెరిగిన పెట్టుబడి ఖర్చులు, ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకొని రుణ పరిమితిని సవరించినట్టు తెలిపింది. బ్యాంకుల వద్ద ఎటువంటి తనఖా లేకుండా రైతులు ఇప్పటివరకు రూ.1.6 లక్షల వరకే రుణాలు పొందే అవకాశం ఉన్నది.దీనిని ఇప్పుడు రూ.2 లక్షలకు పెంచింది. 2010 వరకు రైతుల రుణ పరిమితి లక్ష వరకే ఉండగా దానిని 2019లో రూ.1.6 లక్షలకు పెంచారు. తాజాగా పెంచిన రుణ పరిమితి వల్ల చిన్న, సన్నకారు రైతులు లబ్ధి పొందుతారని రిజర్వు బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. రుణ పరిమితి పెంపుపై త్వరలోనే బ్యాంకులకు సర్క్యులర్ జారీ చేస్తామని వెల్లడించారు.



## గంజాయి విక్రయం..నలుగురి అరెస్ట్

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు:**

గంజాయి విక్రయిస్తున్న నలుగురిని అబ్కారీ ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3లక్షల విలువచేసే 2.1కిలోల గంజాయి, నాలుగు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అంతే కాకుండా విక్రయాలతో సంబంధం ఉన్న మరో ఐదుగురు వ్యాపారులతోపాటు 31మంది వినియోగదారులపై కేసులు నమోదు చేశారు. ఎస్టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి కథనం ప్రకారం… కార్వాన్ టోలీ మజీద్ ప్రాంతానికి చెందిన ఎండీ సలీంఖాన్, ఎండీ ఇంతియాన్ ఖాన్, వంశీకృష్ణ, సోను తమ నివాసంలోనే గంజాయి విక్రయిస్తారు. సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ పోలీసులు శుక్రవారం వారి ఇంటిపై దాడులు చేసి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3లక్షల విలువ చేసే 2.1కిలోల గంజాయి, నాలుగు ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, గంజాయి విక్రయాలతో సంబంధం ఉన్న మరో ఐదుగురితో పాటు 31మంది వినియోగదారులపై కూడా కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ధూల్‌పేట సీఐ మధుబాబు, గోపాల్, ఎస్టీఎఫ్ ఎస్ఐ లలిత, భాస్కర్, హెడ్‌కానిస్టేబుల్, భాస్కర్‌రెడ్డి, అజీమ్, శ్రీధర్, కానిస్టేబుళ్లు ప్రకాశ్, వికాస్ పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్బంధం

**ఆర్మూర్ టౌన్, తెలంగాణ ముచ్చట్లు::**

బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ సర్కారు దమనకాండకు పాల్పడుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలు చేపట్టకుండా ముందస్తు పేరుతో అక్రమంగా నిర్బంధిస్తున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టులకు నిరసనగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై శుక్రవారం నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుంచి ఎవరూ వెళ్లకుండా పోలీసులతో అడ్డగించింది. గులాబీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, నేతలను అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్లకు తరలించారు. నిజామాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావుని హౌస్ అరెస్టు చేశారు. ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను అరెస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన చేసే హక్కు లేకుండా చేసిన పోలీసులు, ప్రభుత్వ తీరుపై గులాబీ శ్రేణులు మండిపడ్డాయి. పోలీసు బలగాలతో ఆందోళనలు అణచాలని చూస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించాయి.



## మలక్‌పేట మెట్రో వద్ద బైకుల దగ్ధం

**మలక్ పేట తెలంగాణ ముచ్చట్లు:**

మలక్‌పేట మెట్రోస్టేషన్ మెట్ల కింద పార్కు చేసిన ఐదు బైకులకు నిప్పంటుకోవడంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దట్టమైన పొగలు మెట్రోస్టేషన్‌ను పూర్తిగా కమ్మేయడంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మలక్‌పేట మెట్రో స్టేషన్ వద్ద పార్కింగ్ స్థలం లేకపోవడంతో నిత్యం స్టేషన్ మెట్ల కింద ప్రయాణికులు తమ ద్విచక్రవాహనాలను పార్కు చేసి వెళ్తుంటారు. అయితే రోజు మాదిరిగానే పార్కు చేసిన వాహనాలకు శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా నిప్పంటుకోవడంతో మంటలు చెలరేగాయి.దట్టమైన పొగలు మెట్రోస్టేషన్‌ను కమ్మేయడంతో ఆందోళనకు గురైన ప్రయాణికులు, మెట్రో అధికారులు చాదర్‌ఘాట్ పోలీసులకు, మలక్‌పేట అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వెంటనే ఫైరింజన్‌తో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే ఐదు బైకులు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనతో మలక్‌పేటదిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ భారీగా స్తంభించిపోయింది. కాగా, మెట్రో స్టేషన్ కింద పార్కు చేసిన వాహనాల నుంచి దొంగలు పెట్రోల్ దొంగిలిస్తుంటారని, పెట్రోల్‌ను దొంగిలించే క్రమంలోనే ఈ ఘటన జరిగి ఉంటుందని చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపారు.



## ట్రంప్ ప్రచారం కోసం మస్క్ 2 వేల కోట్లు ఖర్చు!

**వాషింగ్టన్ తెలంగాణ ముచ్చట్లు::**

ప్రపంచ కుబేరుడు మస్క్ అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం చివరి అంకంలో డొనాల్డ్ ట్రంప్ గెలుపు కోసం 250 మిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ.2,110 కోట్లు) ఖర్చు పెట్టినట్టు గురువారం విడుదలైన ఫెడరల్ ఫైలింగ్స్ వెల్లడించాయి.ఇలా కేవలం ఒక దాత నుంచి వచ్చిన విరాళాలు ట్రంప్ పరిపాలన అమల్లోకి రావడానికి దోహదపడ్డాయి. ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన తర్వాత ఆయన ప్రచారానికి మస్క్ భారీగా ఖర్చు పెట్టారు.



## భారత్ సరిహద్దుల్లో బంగ్లాదేశ్ కిల్లర్ డ్రోన్లు

**ఢాకా, తెలంగాణ ముచ్చట్లు:**

ఇప్పటికే పలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న పొరుగుదేశమైన బంగ్లాదేశ్.. అవసరమైతే దాడికి కూడా వెనుకాడమన్న రీతిలో భారత్ సరిహద్దుకు సమీపంలో టర్కీ తయారీ ఫ్లాగ్ టీబీ2 కిల్లర్ డ్రోన్లను మోహరించింది. బంగ్లాదేశ్‌లో ప్రధాని హసీనా పదవి నుంచి దిగిపోయిన తర్వాత ఈ ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలు అధికమైనట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. నవభారత్ టైమ్స్ కథనం ప్రకారం ఈ డ్రోన్లు పశ్చిమ బెంగాల్ సరిహద్దు సమీపంలో మోహరించి ఉన్నాయి. బంగ్లాదేశ్ ఆర్మీ ఈ టీబీ2 డ్రోన్లు రక్షణ, నిఘా మిషన్లలో వినియోగిస్తుంది. దీనిపై భారత్ ఆర్మీ స్పందిస్తూ.. తాము అప్రమత్తమయ్యామని, హెరన్ టీపీ లాంటి డ్రోన్లను మోహరించి ఉంచామని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. కాగా, రెండు దేశాల మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బంగ్లాదేశ్.. భారత్‌లో ఉన్న ఇద్దరు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది.



## విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారు..

**అయిజ, తెలంగాణ ముచ్చట్లు:**

కేసీఆర్ పదేండ్ల కాలంలో విద్యకు స్వర్ణయుగం తెచ్చారని, ఏడాది కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నదని జిల్లా గురుకుల బాట ఇన్‌చార్జి, బీఆర్ఎస్వీ నేత కుర్వ పల్లయ్య ఆరోపించారు. ఏడాది ప్రజాపాలనలో సీఎం రేవంత్‌రెడ్డి పాఠశాలలు, గురుకులాలను అధఃపాతాళానికి తొక్కి విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నాడని దుయ్యబట్టారు. గురుకులబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అయిజ పట్టణంలోని కేజీబీవీ గురుకుల పాఠశాలను సందర్శించి, సమస్యలను తెలుసుకునేందుకు వెళ్తున్న బీఆర్ఎస్వీ నాయకులను గేటు బయటనే అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా గురుకుల బాట ఇన్‌చార్జి కుర్వ పల్లయ్య మాట్లాడుతూ శాంతియుతంగా గురుకులాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసునేందుకు వెళ్తున్న తమను ముందస్తుగానే పోలీసులతో అడ్డుకొని గురుకులాల్లో నెలకొన్న సమస్యలు బహిర్గతం కాకుండా ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలోని గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా విద్యార్థులను పొట్టనపెట్టుకుంటుందన్నారు. ప్రజాపాలనలో ప్రజాప్రతినిధులు, అధికారులు తనిఖీ చేయకుండా నాణ్యమైన విద్య, భోజనం ఏ విధంగా అందుతుందన్నారు.ఎల్లవేళలా అధికారులు, ప్రజాప్రతినిధులు తనిఖీలు చేస్తేనే వంట ఏజెన్సీలు నాణ్యమైన భోజనం అందిస్తారని, అలా కాకుండా ప్రభుత్వమే తనిఖీలు చేయకుండా విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకుంటుందన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులను బలితీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు గురుకులాల్లో విద్యాభ్యాసం చేస్తున్న 48మంది విద్యార్థులను పొట్టనపెట్టుకుందని విమర్శించారు. గురుకులాలను సందర్శిస్తే సీఎం ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.గురుకులాల్లోని సమస్యలు ఎక్కడ బహిర్గమవుతాయోనని భయం పట్టుకుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు ఉందని, ఆ హక్కులను కాలరాసే హక్కు ఎవరికీ లేదన్నారు. పోలీసులతో నిర్బంధాలను విరమించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు. అనంతరం సొంత పూచీకత్తుపై నాయకులను విడుదల చేశారు. అలాగే మండలంలోని ఉప్పల జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మత్తాలి, కుర్వ వీరేశ్, మాధవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకం

- పోలీస్ కమిషనర్
- పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో ఘనంగా 62 వ. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:





పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కొనియాడారు. 62 వ. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని సిటీ పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన పోలీస్ కమిషనర్ ముందుగా సాయుధ హోంగార్డు ప్లాటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు పరిశీలించారు. పరేడ్ కమాండర్ గా ఈ. వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ... హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. ఇటీవల భారీ వరదల సమయంలో తమ ఇల్లు సైతం వరద తాకిడికి గురై కుటుంబం ఇబ్బందులలో వున్నప్పటికి అంకిత భావంతో సమాజ సేవలో నిమగ్నమైయ్యారని అన్నారు. సాధారణ విధులు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తూ.... హోంగార్డు వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ, మధ్యప్రదేశ్ , చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు.

నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హోంగార్డుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం హోంగార్డుల స్పోర్ట్‌స్‌మీట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్ ,అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి , ఏసీపీ సాంబరాజు,ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్ , నర్సయ్య , హోంగార్డు ఆర్ ఐ సురేష్, శ్రీశైలం, అప్పలనాయుడు పాల్గొన్నారు.



# బి ఆర్ అంబేద్కర్ భారతదేశ ప్రజాస్వామ్య మార్గదర్శ నిర్దేశకుడు

- బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

అఖిలభారతవ యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల నుండి అట్టడుగున సామాజిక స్పృహకు దూరమైన బహుజనులకు ఈ దేశంలో సామాజిక న్యాయం అందించాలని తపనతో పోరాటం చేసిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. వారు చూపిన మార్గ నిర్దేశికత్వం వల్లనే బడుగు బలహీన వర్గాల వారు రాజకీయ సామాజిక, చైతన్యం కలిగి ఉన్నారని, రిజర్వేషన్ల కొరకు కేంద్ర ప్రభుత్వం తోనే పెద్ద యుద్ధం చేశారని, ఈ దశలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా, కేంద్ర మంత్రి పదవిని సైతం త్యాగం చేసి మనకు మంచి భవిష్యత్తును ఇచ్చారని, అలాంటి వ్యక్తి ఈ దేశంలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకదాని కోటేశ్వరరావు తెల్లబోయిన రమణ, పొదిలి భూపతి రాగం బాబు కనక బండి విజయలక్ష్మి , మేడిదల తిరుపతిరావు ఫంకు మురళి, నన్నెబొయిన సాంబశివరావు మరియు తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ త్యాగల ఫలితమే నేటి స్వేచ్ఛ

- జనసేనపార్టీ ఇంచార్జ్ గాదె పృథ్వి

స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు :

రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు.అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని వారి విగ్రహానికి జనసైనికులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహనీయులు డా. బి. ఆర్ అంబేద్కర్ ఎన్నో అసమానతలు ఎదుర్కొని దేశ ప్రజలకు ప్రపంచంలోనే బలమైన రాజ్యాంగాన్ని ఇచ్చారన్నారు. సమాజంలో వివక్షకు గురైనప్పటికీ అవమానాలను సైతం భరించి ప్రపంచం గర్వించదగ్గ విద్యావేత్తగా నిలిచారని తెలిపారు. తన మేధస్సుతో ప్రపంచానికి స్ఫూర్తినిచ్చారన్నారు. వారి జీవితాన్ని ప్రతి పౌరుడు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.అంబేద్కర్ సేవలు స్మరించుకోవాలన్నారు.రాజ్యాంగ విలువలు భావి తరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మహమ్మద్ రజాక్, మునిగాల పవన్, అక్కెనపల్లి సాయి, గ్యార బన్నీ,ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# కాజీపేటలో చిరువ్యాపారుల ఆక్రమణల కూల్చి

కాజీపేట తెలంగాణ ముచ్చట్లు

నగర స్మార్ట్ సిటీ లో భాగంగా కాజీపేట పట్టణంలో చిరువ్యాపారులు రహదారికి ఇరు వైపుల దుకాణాల సముదాయాలను ఏర్పాటు చేసుకుని ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తునందున వారి ఆక్రమణలను కూల్చివేత పనులను కార్పొరేషన్ అధికార యంత్రాంగం యుద్ధ ప్రతిపాధికన చేపట్టింది. ఫాతిమా బ్రిడ్జి మొదలుకుని బాపూజీ నగర్ చౌరస్తా వరకు రహదారికి ఇరువైపుల చిరువ్యాపారులు మడిగేలు, తోపుడు బండ్లును ఏర్పాటు చేసుకుని, రహదారిని ఆక్రమించుకుంచు కోవడం, ఆ ప్రదేశంలో ఆటోలు నిలుపుతుండడంతో ఆ ప్రాంతమంతా రద్దీ గా మారిపోయింది. కాజీపేట చౌరస్తాలో చిరు వ్యాపారుల అడ్డాలతో ఆటో లు అడ్డదిడ్డంగా నిలుపుతుండటంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ కావడంతో రైల్లు అందక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల లను ఎదుర్కొంటున్నారు. కాజీపేట నుండి ఇతర ప్రాంతాలకు వేల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు నిరంతరం జరుపుతుంటారు హైదరాబాద్ కు వెళ్లేందుకు ప్రయాణికులు బస్టాండ్ వద్ద నానా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు కాజీపేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన చిరు వ్యాపారుల దుకాణాలు, పండ్ల బండ్లు, ఆటోలతో నిత్యం ట్రాఫిక్ జామ్ తో ఇబ్బందులు పడుతున్నామని చర్యలు చేపట్టాలని పలువురు జిల్లా కలెక్టర్, కమిషనర్ కు ఫిర్యాదు చేశారని తెల్సింది. జిల్లా అధికార యంత్రంగం ఆదేశానుసారం టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే చిరువ్యాపారులు, వ్యాపారులు ఆక్రమించుకున్న ప్రాంతంను ఖాళీ చేయాలని ఆదేశించిన పట్టించుకపోవడంతో మున్సిఫల్ కార్పొరేషన్ అధికార యంత్రాంగం, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సహకారంతో, డిఆర్ఎఫ్ బృందం రెండు జేసీపీ లతో చౌరస్తాలోని చిరువ్యాపారుల మడిగేలు, రోడ్డుకు ఇరుప్రక్కల దుకాణాదారులు ముందు పుత్ పాత్ లపై ఏర్పాటు చేసుకున్న వస్తువులు, సైన్ బోర్డులులను నిర్దాక్షణంగా కూల్చి వేశారు. చిరువ్యాపారులు ఖాళీ చేసేందుకు సమయం కావాలని అధికారులు విన్నవించుకుంటున్న పట్టించుకోకుండ కట్టడాలను కూల్చారు కార్పొరేషన్, పోలీస్అధికారులతో చిరువ్యాపారులు, దుకాణదారులకు మధ్య వాగ్వివాదంకు జరిగింది. చిరువ్యాపారులు తొలగింపును అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఫలితం లేకుండ కార్పొరేషన్ అధికారులు సిబ్బందితో కూల్చి వేయించారు. కూల్చి వేసిన వస్తువులను మున్సిపల్ ఆర్ఎఫ్ బృందం, మున్సిఫల్ సిబ్బంది ట్రాక్టర్లలో ఏక్కించి పంపించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏ సీపీ రజిత, టీ పీ ఎస్ లు వెంకటరమణ, రోజారెడ్డి, శ్రీకాంత్, ఖలీల్, చైర్మెన్ సదారెడ్డి, తదితర మున్సిపల్ అధికారులతో పాటుగా కాజీపేట సీఐ, ఎస్సైలు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి

- మాజీ ఎంపీ నామ

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి అత్యున్నత విలువలను అందించిన అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి చేసారని, దేశ సమైక్యతకు పునాది వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. సమాజంలో పేరుకుపోయిన అసమానతలు రూపుమాపేందుకు ఆయన చూపిన చొరవ ఆమోఘమైనదని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైందని, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేసారు. నేటి యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి అందరం కృషి చేయాలని నామ కోరారు.



# మనువాధుల చేర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమిద్దాం
- ఎల్లాపూర్ గ్రామఅంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్ర తిరుపతి

హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:

ప్రపంచ మేధావి నవయుగ పురుషుడు భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించి హక్కులను సాధించుకుందామని,మనువాధుల చేర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకొవాల్సిన బాధ్యత మనపై ఉందని ఎల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్ర తిరుపతి పిలుపునిచ్చారు.శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్ ఎల్లాపూర్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా మహానీయుని విగ్రహానికి వద్ద కొవ్వొత్తులు వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎర్ర తిరుపతి మాట్లాడుతూ... భారత దేశ ప్రజలకు తన ఆరోగ్యం పూర్తిగా క్షీణిస్తున్న, అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగం రూపంలో హక్కులను ప్రవేశ పెడితే కొంతమంది మనువాధ శక్తులు రాజ్యాంగాన్ని మార్చేకుట్రలు చేస్తున్నారని,భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని, హక్కు లను కాపాడుకోని,ప్రశ్నించే తత్వాన్ని పెంపోందించుకోవాలన్నారు.ఈరోజు దేశ ప్రజలందరికి చీకటి రోజని తను మరణించి రాజ్యాంగం రూపంలో మనకు వెలుగులు ప్రసాదించారన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం , ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రకాష్, ఎర్ర చేరలు, వైస్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల రాజయ్య, సాంబయ్య, బిక్షపతి, గోలి వెంకట్ రంగారెడ్డి, ఎర్ర రమేష్, మోతె మధుసూదన్ రెడ్డి, శ్రీపెల్లి సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు చిక్కిన రాయపర్తి ఎస్.బి.ఐ బ్యాంక్ దోపిడి దొంగల ముఠా సభ్యులు

వరంగల్ క్రైమ్,తెలంగాణ ముచ్చట్లు:






గత నెల 18వ తేది అర్ధరాత్రి రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్‌లో దోపిడికీ పాల్పడిన ఉత్తరప్రదేశ్, మహరాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎనబై లక్షల నాలగు వేల రూపాయల విలువ గల రెండు 2కిలోల 520 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక కారు, పదివేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపిఎస్ వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులతో పాటు, పరారీలో మరో నలుగురు నిందితులు ఏడుగురు సభ్యులు ముఠా ఏర్పాడ్డారు. పరారీలో వున్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నవాబ్ హసన్ కొద్ది రోజుల కిందిత ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో వుండే బ్యాంక్‌లు, బ్యాంక్ భద్రత ఏర్పాట్లపై రెక్కీ నిర్వహించాడు. అనంతరం నిందితుడు ఉత్తర ప్రదేశ్, మహరాష్ట్రలకు చెందిన మిగితా నిందితులు కలిసి హైదరాబాద్‌కు చేరుకున్నారు. వ్యాపారం ముసుగులో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఈ ముఠా ముందుగా గుగూల్ ద్వారా మారూమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించడం జరిగింది. సేకరించిన సమచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ చోరీ అనువైనదిగా గుర్తించి ఈ బ్యాంక్‌లో చోరీ చేసేందుకు ఈ ముఠా సిద్దపడ్డారు. ఈ చోరీలో భాగంగా నవంబర్ 18తేది అర్ధరాత్రి తెలవారితే 19 తారీకున నిందితులు హైదరాబాద్ నుండి నిందితుల్లో ఒకడైన హిమాన్షు డ్రైవింగ్ చేస్తున్న ఒక కారులో రాయపర్తి గ్రామ శివారు ప్రాంతాన్ని చేరుకున్నారు. అనంతరం కారును తిరిగి తెల్లవారుజామున నాలుగు గంటలకు రమ్మని కారుని వెనక్కి తిప్పి పంపారు. అనంతరం మిగితా ఆరుగురు నిందితులో పంట పొలాల ద్వారా నిందితులు రాయపర్తి కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకొని అక్కడ వున్న కిటికీని నిందితులు తొలగించి బ్యాంక్ లోనికి చొరబడిన ఈ ముఠా సభ్యులు ముందుగా బ్యాంక్ సెక్యూరీటీ అలారంతో పాటు, సిసి కెమెరాల వైర్లను నిందితులు కట్ చేసి ఇద్దరు నిందితులను తొలగించిన కిటీకి వద్ద కాపలగా వుంచి ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు బ్యాంక్ స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి, స్ట్రాంగ్ రూంలో వున్న మూడు లాకర్లను ఈ ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి లాకర్లను కట్ చేసి అందులోవున్న సూమారు 13కోట్ల 61లక్షల రూపాయల విలువ గల బంగారు ఆభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకోని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్‌లో వదిలి వేయడంతో పాటు అక్కడి నుండి వెళ్ళే ముందుగా సిసి కెమెరాల సంబంధించిన డివిఆర్‌ను ఈ ముఠా ఎత్తికెళ్లారు. చోరీ అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరాబాద్ కిరాయి తీసుకున్న ఇంటికి చేరుకొని నిందితులు చోరీ సొత్తును ఏడు సమాన వాటాలు పంచుకున్నారు. నవంబర్ 19వ తేదిన నిందితులు మూడు బృందాలు వీడిపోయిన మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు తిరిగివెళ్ళిపోయారు.

ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలకో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, సిసిఎస్ ఏసిపి భోజరాజు, నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పదిపైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితుల పట్టుకోవడ కోసం ఈ ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలో వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచారాన్ని సేకరించి ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు వారి నుండి చోరీ సోత్తున స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేధించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపిలు నర్సయ్య, భోజరాజు, కిరణ్‌కుమార్, ఆత్మకూర్, రఘునాథ్‌పల్లి, సిసిఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీనివాసరెడ్డి, బాలాజీ వరప్రసాద్, శివకుమార్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్‌రావు, మహేందర్ రెడ్డి, అబ్బయ్య, పవన్‌కుమార్, విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు ఎస్.ఐలు, ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక





## ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి వేడకలు

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

శ్రీరంగాపూర్ మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా నందు శుక్రవారం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి వేడుకలు.... శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ పర్వతాలు ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా ఎస్సి ఫెడరేషన్ కన్వీనర్ బి .రమేష్ మరియు శ్రీరంగాపూర్ మండల బిసి నాయకులు శ్రీహరి రాజు, బీసీ నాయకులు బిచ్చన్న మరియు హమాలి సంగం సభ్యులు చిన్న అయ్యన్న అంబేద్కర్ గారి విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ముఖ్య అతిథులు బీసీ నాయకులు శ్రీహరి రాజు మాట్లాడుతూ ..డిసెంబర్ 6 బడుగు బలహీన వర్గాలకు ఈరోజు ఒక బ్లాక్ డే అని, భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉన్నంతవరకు , మనం మన హక్కులు సాధించే వరకు అంబేద్కర్ మన అందరిమధ్యలో ఎల్లకాలం జీవించి ఉంటారని , రాజ్యాంగ ఫలాలు , రాజ్యాంగ హక్కులు ప్రతి ఒక్కరికి చెందాలని , బహుజన రాజ్యాధికారమే అంబేద్కర్ యొక్క ఆశయమని శ్రీహరి రాజు మాట్లాడడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బీసీ నాయకులు శ్రీహరి రాజు, బుచ్చన్న, చుక్క నాగన్న,గుంటి నాగన్న, పిల్లికండ్ల వెంకటయ్య, పసుల రాముడు, శివకుమార్ నాయుడు, మరియు ఎస్సీ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ బి.రమేష్,, శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె. పర్వతాలు, మండల ఎస్సీ ఫెడరేషన్ సెక్టార్ కన్వీనర్ జె .ఆశన్న, మండల యూత్ కన్వీనర్ బి. సంపత్ కుమార్, శ్రీరంగాపూర్ పట్టణ కన్వీనర్ కె .రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి జె .లక్ష్మణ్, పట్టణ కోశాధికారి జె. రాముడు, పట్టణ యూత్ కన్వీనర్ జే. వంశీ కుమార్, పట్టణ సెక్టార్ కన్వీనర్ పి.శ్రీనివాసులు, పట్టణ సెక్టార్ ప్రధాన కార్యదర్శి కె .శ్రీనివాసులు , ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు కే నాగరాజ్, జె. రవి కుమార్ మరియు హమాలి సభ్యులు చిన్న అయ్యన్న, శ్రీనివాసులు, జల్లాపురం నాగన్న, ట్రాక్టర్ బిసన్న, ఏ కురుమన్న, ఎల్లయ్య, కే నరసింహ, గూడెం భూషన్న, కె రాముడు, జె ఎల్లస్వామి, బండలయ్య, ధర్మరాజు, జె. కృష్ణయ్య,, ఎన్ .బాలు, జె. అర్జున్ మరియు ఎస్సీ కాలనీ వాసులు లెక్చరర్ జె. కురుమూర్తి, ఎన్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న మెగావత్ రవికి అభినందనలు

- బిజెపి మండల ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, రాష్ట్ర యువసేన ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామం పుల్య తాండకు చెందిన మెగావత్ రవి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించి ఫార్మసీ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ..పెద్దమందడి బిజెపి మండల ఉపాధ్యక్షులు, గిరిజన రాష్ట్ర యువసేన ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్ మెగావత్ రవికి అభినందనలు తెలిపారు.



## దేశంలో రక్తహీనత కేసులు ఎక్కువగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వానికి తెలియదా..?

* మహిళలు.. ముఖ్యంగా గర్భిణులు, పిల్లలపై తీవ్ర ప్రభావం పడుతోంది..
* లోక్ సభలో లిఖితపూర్వకంగా కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

దేశంలో మహిళలు, గర్భిణులు, బాలింతలు.. పిల్లలపై రక్తహీనత తీవ్ర ప్రభావం చూపుతోందని, ఈ కేసులు ఎక్కువగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వానికి తెలియదా..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. దీని నివారణకు చేపట్టిన పథకాలు, కార్యక్రమాలతో వచ్చిన మార్పు వివరాలు ఏమిటని అడిగారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఈ మేరకు శుక్రవారం లోక్ సభలో లిఖిత పూర్వక ప్రశ్నలో కోరారు. దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల సహాయ మంత్రి అనుప్రియా పటేల్ సమాధానమిచ్చారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (201921) ప్రకారం.. దేశంలోని 1549 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో రక్తహీనత 57 శాతం, 659 నెలల వయస్సు గల పిల్లల్లో 67.1 శాతంగా ఉందని తెలిపారు. నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం అనీమియా ముక్త్ భారత్ (ఏఎంబీ) అనే కార్యక్రమాన్ని 6X6X6 వ్యూహంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలలకు సంబంధించి 659 నెలలు, 59 సంవత్సరాలు, కౌమారదశలో 1019 ఏళ్ళు, మహిళలు 15 49 సంవత్సరాలు లోపు వారు, గర్భిణులు, బాలింతలకు ఆరు దశల్లో రోగనిరోధక ఇనుము, ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ (IFA) సిరప్ ఇస్తున్నట్లు తెలిపారు.గర్భిణులు, బాలింతలకు రెండో త్రైమాసికంలో, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలుఅందజేస్తున్నామన్నారు.

**ప్రతి ఏటా అంచనా..**

ఏడాది పొడవునా డిజిటల్ ఇన్వాసివ్ హిమోగ్లోబినో మీటర్ తో గర్భిణులు, మహిళల్లో రక్తహీనతను పరీక్షిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి తన జవాబులో వివరించారు. అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ద్వారా.. పౌష్టికాహారం అందేల చూస్తున్నామని తెలిపారు. అలాగే.. జాతీయ, ప్రాంతీయ, రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాలతో రక్తహీనత ముక్త్ భారత్ అమలును అంచనా వేయిస్తున్నట్లు తెలిపారు. ఇంకా..ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు, ఆశ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ కోసం సమష్టిగా కృషి చేస్తున్నట్లు వివరించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**



వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ముచ్చేర్ల గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్,డ్రైనేజ్ నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,మాజీ జడ్పీ చైర్మన్,వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దశల వారిగా అన్ని డివిజన్ల పరిధి లోని విలీన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందని, డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్నారని మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వమని ప్రజలందరూ బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ వర్ణగంటి అరుణ, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, డివిజన్ అధ్యక్షుడు చిర్ర నరేష్ గౌడ్, దేవరకొండ అనిల్, చిర్ర రాము, ముట్టెడ భరత్, ఐలయ్య పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తాటికాయల రాజేందర్

**జఫర్గడ్,తెలంగాణ ముచ్చట్లు:**



మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా మండలం లోని వడ్డేగూడెం గ్రామానికి చెందిన తాటికాయల రాజేందర్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ లైన్ ద్వారా జరిగిన ఎన్నికల్లో రాజేందర్ గెలుపొందారు. శుక్రవారం రాజేందర్ మండల కేంద్రంలో మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్యకు , పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, యువతకు కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



## ఖమ్మం లో యం యం టైర్ పంచర్ వర్క్ షాప్ ప్రారంభోత్సవం..

- ముఖ్యఅతిథిగా ముఫ్తీ జలాలుద్దీన్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలో స్థానిక అబ్దుల్ కలాం నగర్ దర్గా పక్కన శుక్రవారం నాడు ముస్లిం మత పెద్దలు ముక్తి జలాలుద్దీన్ చేతుల మీదగా ఎంఎం టైర్ పంచర్ వర్క్ షాప్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమాని షేక్ సొందు, గౌస్, దర్గా ముజావర్ యూసఫ్, జానీ మియా, జిలానీ, తదితరులు పాల్గొన్నారు



## శివాలయం పున నిర్మాణానికి శంకుస్థాపన చేసన ఎమ్మెల్యే

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

హసన్ పర్తి మండల పరిధి అనంతసాగర్ గ్రామంలో అనంతపద్మనాభ స్వామి, శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయాల పున నిర్మాణం కోసం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,మాజీ జడ్పీ చైర్మన్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతి శంకుస్థాపన చేశారు. అనంతరం పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా పూజారి వేద మంత్రాలతో ఎమ్మెల్యే నాగరాజు, కోఆర్డినెటర్ ధన్వంతి లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ వైస్ ఛైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుక కుమార్, బండ చంటి, రామంచ దయాకర్, వట్టే శ్రీనివాస్ రెడ్డి, వట్టే బుచ్చి రెడ్డి, రామంచ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు**

కాజీపేట లో వాడ వాడాలా రాజకీయ, సామాజిక, అంబేద్కర్ వాదులు, కుల మతాలకు, పార్టీలకు అతీతంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

**చౌరస్తాలో**

టిఆర్ఎస్ పార్టీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి రమేష్ కు లతోపాటు అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హాజరైన నాయకులు పెద్ద ఎత్తున జై భీమ్ అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా నార్లగిరి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలోనే అన్నగారిని ప్రజలకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాధికార దిశగా ఎంతో కృషి చేశాడని ఆయన తెలిపారు. మనకు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించినారని అయినాగాని మన హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఇకనైనా మనం అంబేద్కర్ ఆలోచన విధానాలను పాటిస్తూ రాజ్యాధికారం దిశగా ప్రభుత్వాలను ఎన్నుకోవాలని ఆయన కోరారు. అలాగే కాజీపేట పట్టణంలో చిరు వ్యాపారుల దుకాణాలను ఖాళీ చేపిస్తున్న అధికారులు, అధికార పార్టీ నాయకులు వెంటనే వారికి జీవన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సుంచు కృష్ణ, పాలడుగుల శివకుమార్, ఎండీ అఫ్జల్, సిరిమల్లె దశరథం, పాలడుగుల రామస్వామి, పరిగెల వినయ్, దువా నరేష్, కోండ్ర శంకర్, గబ్బెట కరుణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



కాజీపేట చౌరస్తాలో టిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో

**బాపూజీ నగర్ లో**

పోచమ్మ గుడి ఆవరణలో తే జో మై మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మర్యాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి బండి విజయకుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన హక్కులను కాపాడుకొనుటకు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాలని వారు కోరారు. రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన రిజర్వేషన్ ను రూపుమాపుటకు ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని వీటిని తిప్పికొట్టేందుకు అందరు సంసిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారి ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కోశాధికారి పప్పుల గోవర్ధన్, సిహెచ్ కొమ్మలు, కొండా నర్సింగ్ రావు, తండమల్ల వేణు, పట్నం మనోహర్ రావు, మైలారం శంకర్, పరుష వెంకటరాజు, బత్తుల సమ్మయ్య, కాలేశ్వరం వెంకటేష్ ,బండి రామచందర్, పడిదల శేఖర్ ,పార్లపల్లి రాజేష్, జానపట్ల యాదగిరి, బరా బరి ఉప్పల్ రావు, బండారి నరసింహ రావు, గారి కుమార్ స్వామి అల్వాల అనిల్, ఒగ్గుల భద్రయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

**డీజిల్ కాలనీలో**

భారతరత్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని డీజిల్ కాలనీ చౌరస్తాలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ భారతదేశ ప్రజల మన భావాలు తెలిసిన అంబేద్కర్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళ అగ్రవర్ణ పేదలకు కార్మిక కర్షకులకు రాజ్యాంగంలో అందరికీ సమానమైన హక్కులు కల్పించిన మహానుభావుడని ఆయన కొనియాడారు. కేవలం ఎస్సీల నాయకుడే కాదు అని ప్రపంచ దేశాలకు ఆరాధ్యుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన ఆలోచన విధానాన్ని మంట కలపాలని కొన్ని మతోన్మాద శక్తులు పన్నాగం పండుచున్నారని దానిని అందరం ముక్త కంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బొడ్డు దేవయ్య, రాజారపు యాదగిరి, కంకణాల సురేందర్, రామగిరి శ్రీనివాస్, బొబ్బిలి రవి, బట్టు దామోదర్, సమ్మయ్య, నందిపాక శంకర్, బి అశోక్, రామ్మోహన్, వనపర్తి అశోక్ తదితరులు హాజరైనారు.



తేజ మైౖ మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో



### రైల్వే స్టేషన్ లో

కాజీపేట లోని రైల్వే స్టేషన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ని కురుస పల్లి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ బన్న ఐలయ్య, స్టేషన్ సూపరింటెంట్ అగ్గి రవీందర్, కాంగ్రెస్ నాయకురాలు సాగరిక, ఎమ్మార్పీఎస్ నాయకుడు సురేందర్, రైల్వే సంగ్ నాయకులు కొత్త మురళి ,డిఎంఆర్కే నాయకులు యమునాకర్ రెడ్డి లు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించండి

- స్పీకర్ ప్రసాద్ కు వినతి పత్రం అందించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**




హైదరాబాద్‌లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను శుక్రవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు కలుసుకుని ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలంటూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, "సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి పౌరుడికి సమాచారం పొందే హక్కు ఉంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టీఐ కమిషనర్ల నియామకానికి చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తాను" అని హామీ ఇచ్చారు. కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, "సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసిన సమాచారాన్ని 30 రోజుల్లో అందించాల్సి ఉంటే నెలలు గడిచినా కొన్ని కార్యాలయాలు స్పందించడం లేదు. సెక్షన్ 19 ప్రకారం చేసిన అప్పీల్స్ కూడా కమిషనర్లు లేక అనేక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని, స్టేట్ కమిషనర్లను త్వరగా నియమించాలని కమిటీ డిమాండ్ చేసింది .ఈ సమావేశంలో కమిటీ సభ్యులు సూర స్రవంతి, మల్లం వెంకటేశం, గుండెల రాయుడు, బత్తుల మహేష్ గౌడ్, జి.ప్రియ రెడ్డి, వింజమూరి గణేష్, అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా షెడ్యూల్ కుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఏ. శ్రీలత, ఉమ్మడి వరంగల్ జిల్లా షెడ్యూల్ కులముల అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ కె. జగన్ మోహన్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డాక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ అసమానతలు లేని సమాజం కోసం జీవితాంతం పోరాటం చేసిన మహానేత. ఆయన ప్రపంచ మేధావిగా ప్రశంసించబడతారు. రాజ్యాంగంతో సమానత్వానికి మార్గదర్శనం చూపారు" అని తెలిపారు.కార్యక్రమంలో శాఖ సిబ్బంది అనిల్ కుమార్, అరుణ్ లెనిన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల రాపాకపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు మైస.ఉపేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ, "డాక్టర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు సమాన హక్కులు అందించింది. ఆయన ఆశయాలు, ఆలోచనలు ప్రతి పౌరుడికి మార్గదర్శకంగా ఉంటాయి. భావితరాలకు ఆయన సిద్ధాంతాలను పరిచయం చేయడం మన బాధ్యత" అని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ కందుకూరి వినోద, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కందుకూరి ప్రభాకర్, జయేందర్, ప్రసాద్, రమేష్, చింత రణధీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జీవితం...
# అనుభవాల కలగూరగంప

జీవితం మొదలవుతుంది నీ ఒక్కడి ఏడుపుతో... ముగుస్తుంది పది మంది ఏడుపుతో. ఆ రెండిటి మధ్య, ఒక గడిచే కాలం... అందులోని క్షణాలు నీ నవ్వు, మరికొన్ని నీ కన్నీరు.

నువ్వు నవ్వించే క్షణాలు ఉంటాయి, అలాగే ఏడ్పించే క్షణాలూ ఉంటాయి. నువ్వు కష్టపడే రోజులు ఉంటాయి, మరి నువ్వు ఇంకొకరిని కష్టపెట్టే రోజులూ ఉంటాయి. ఈ జీవితం అనేది అలవాట్లతో నిండిపోతుంది, పొరపాట్లతో ఆక్రమించబడుతుంది.

కొందరి బ్రతుకుల్లో ఎదురుపోట్లు ఉంటాయి, మరికొందరి బ్రతుకుల్లో వెన్నుపోట్లు. నాటకమై నడుస్తుంది ఈ జీవితం... కొందరు నటిస్తారు, మరికొందరు నలిగిపోతారు. అందరికి ఇక్కడ ఒక "ఆస్కార్" ఉంటుంది, జీవితం అనే రంగస్థలంలో.

కొందరి బ్రతుకుల్లో వారు ఆడేది ఆటే. మరికొందరి బ్రతుకుల్లో జీవితం వారితో ఆడినదే ఆటగా మిగిలిపోతుంది. బంధాలతో ఆనందంగా ఉండేది కొందరు, ఏ బంధం లేక అనాథగా మారేది మరికొందరు.

కొంతమందికి కోట్లు ఉండి కోటల్లో జీవితం, మరికొందరు ఆ కోట నీడలో చెత్తకుప్పల్లో బ్రతుకుతారు. కొందరి బ్రతుకులు ఆశయాల కోసం పయనిస్తే, మరికొందరు ఆశ్రయాల కోసం పయనిస్తారు.

రుచికరమైన భోజనానికి వెతుకులాట ఉంటే, మరికొందరి ఆకలి కడుపు కేవలం ఒక గింజకే ఆశగా ఎదురుచూస్తుంది. కొందరి కలం కాగితాన్ని నిండుస్తే, మరికొందరి రాతలు మాత్రం చిత్తుకాగితాల్లో దోషపడి ఉంటుంది.

కొన్ని తరాలకు సరిపడే ఆస్తులు కొందరు సంపాదిస్తారు, మరికొందరు చివరికి కాటికి నలుగురిని మాత్రమే సంపాదిస్తారు. కొందరు దానం చేస్తారు, మరికొందరు ద్రోహం చేస్తారు.

చివరికి, భూమిలో కలిసేది కొందరు, గాలిలో కలిసి పోవేది మరికొందరు. కొందరు చరిత్రలో నిలుస్తారు, మరికొందరు చరిత్రలో ఒక పేరుకూడా లేక మాయమవుతారు.

ఇదీ జీవితం... ఎవరి నాటకమో, ఎవరి పోరాటమో, ఎవరి గమ్యమో... నువ్వు ఎలా సాగిస్తావో అది నీ చేతిలోనే ఉంది.



హరికుమార్



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

- ఇది జిల్లా చరిత్రలో నిలబడి పోతుంది

**యాదాద్రి, తెలంగాణ ముచ్చట్లు:**

దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్లాంట్ ప్రారంభోత్సవ ఏర్పాటును పరిశీలించిన మంత్రులు. ఇరిగేషన్ శాఖ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్,మంత్రులకు ఘన స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,.

**సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేసిన మంత్రులు..**

పవర్ ప్లాంట్లో యూనిట్ 2 ద్వారా విద్యుదుత్పత్తిని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి .ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ. ఒక సంవత్సర పరిపాలన పూర్తి చేసుకున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజలందరూ విజయోత్సవాలు చేసుకుంటున్నారు అని అన్నారు. సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయమనే నినాదంతో ముందుకు కొనసాగుతున్నాం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంగా డెవలప్మెంట్ వెల్ఫేర్ ఇంక్లూజివ్ లో సోషల్ జస్టిస్ మా మూల సిద్ధాంతాలు దీని ప్రకారమే ఒక సంవత్సర పరిపాలన కొనసాగింది అని అన్నారు.. అదే పద్ధతిలో మరో నాలుగు సంవత్సరాల పరిపాలన కొనసాగించబోతున్నాం అన్నారు.ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకోవడంలో భాగంగానే 800 మెగావాట్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ను మిర్యాలగూడ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ప్రారంభించడం సంతోషదాయకం, ఇది జిల్లా చరిత్రలో నిలబడబోతుంది అని అన్నారు.. తదనంతరం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ముఖ్యమంత్రి నీటి విడుదల చేయనున్నారు అని తెలియజేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా ఈ సంవత్సర కాలంలో ఇరిగేషన్, విద్యుత్ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించింది అని అన్నారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా నేరేడుచర్ల రోడ్డు నందు గల సూర్య తేజ రైస్ మిల్ ఇండస్ట్రీ నందు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..






# అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్యాపేట జిల్లా. తెలంగాణ ముచ్చట్లు:**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద శుక్రవారం నాడు జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ప్రకారమే ఈరోజు దేశంలో రాష్ట్రంలో దళిత గిరిజనులు బడుగు బలహీన వర్గాల వారికి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించబడ్డాయనున్నారు ఆ రిజర్వేషన్ల ఆధారంగానే ఎంతోమంది రోజు చట్ట సభలతో పాటు ఉద్యోగాలలో ఉన్నారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ మున్సిపల్ అధ్యక్షులు ఈ వీరేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకర జనార్ధన్ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య మాజీ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్. నాయిని కృష్ణ ఫతేపురం సుధాకర్ భాస్కర్ నాయక్ తిరుమణి యాదగిరి, కిష్టు నాయక్ ,రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**వలిగొండ తెలంగాణ ముచ్చట్లు:**

మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన నిఘంటువు, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ సూచించిన బాటలోనే నడుచుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే ఆయనకు నిజమైన ఘన నివాళులు అర్పించినవారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మామిళ్ల రత్నయ్య, జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదయ్య, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్ కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శులు కట్ట సురేష్, వలమల్ల బిక్షపతి, బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెర్ల రామచందర్, బేడ బుడగ జంగాల జిల్లా నాయకులు ముత్తు, గుర్నాథ్ పల్లి గ్రామ అధ్యక్షులు జక్క స్వామి, మొగిలి పాక గ్రామ అధ్యక్షులు చలిచీమల నరసింహ, నాయకులు కట్ట దానయ్య, వీసం రాజు, మామిండ్ల నరసింహా తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**సూర్యాపేట తెలంగాణ ముచ్చట్లు:**

భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకూబ్ తిరుమలగిరి తెలంగాణ చివరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశం కోసం వారు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, తిరుమలగిరి మాల మహానాడు మండల అధ్యక్షులు గంట సందీప్, ఉపాధ్యక్షులు పెరుమళ్ళ జానీ, తిరుమలగిరి మున్సిపల్ అధ్యక్షులు గంట లక్ష్మణ్, తిరుమలగిరి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కందుకూరి విష్ణు, గడ్డి దిలీప్, భాస్కర్, నవీన్ కుమార్, దావీద్,జాన్ నరసయ్య, పగిడిమర్రి పురుషోత్తం, రంజిత్,జోసఫ్, ప్రకాష్, పిల్లి సందీప్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

**ఆత్మకూర్ తెలంగాణ ముచ్చట్లు:**

ఆత్మకూరు మండలం లోని అగ్రంపాడు జాతర సమీపంలో సంగెం, గీసుగొండ,ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులతో శుక్రవారం పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శనివారం రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సంగెం, గీసుగొండ మండలాల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. అలాగే కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ వద్ద నిర్వహించే సభకు బూత్ స్థాయి హాజరు కావాలన్నారు.టెక్స్టైల్ పార్క్ నిర్మాణంలో భూమి కోల్పోయిన 863 మంది రైతులకు డ్రా పద్ధతిలో ప్లాట్ నెంబర్లను ఇవ్వబోతున్నమని, టెక్స్టైల్ పార్కును సందర్శిస్తారని, గొర్రెకుంటలో బ్రాహ్మణ భవన్ ని ప్రారంభిస్తారని, అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద యెత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు,మాజీ మార్కెట్ చైర్మన్ బోరిగం స్వామి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**ఆత్మకూర్ తెలంగాణ ముచ్చట్లు:**

ఆత్మకూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ విజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు జరిపారు ఆత్మకూరు మండలంలోని నీరుకుల్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జాతీయ మాల మానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతి కోసమే కాకుండా భారత రాజ్యాంగా రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాలకు జాతులకు రిజర్వేషన్ కల్పించి అందులో వెనుకబడిన తన జాతి కోసం ఎంతో కష్టపడ్డాడని ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి తన కుటుంబాన్ని వదిలేసి భారతదేశ సమాజానికి తన వంతు కృషి చేసిన ప్రపంచంలో ఏకైక నాయకుడు అంబేద్కర్ కొందరు నాయకులు వివిధ సంఘాలతో పేర్లు పెట్టుకుని దళిత జాతిని విడగొట్టాలని ఆలోచిస్తున్నారు ఇలాంటి ఆలోచన మానుకొని దళిత జాతి కోసం అంబేద్కర్ కన్నా కలల కోసం దళిత జాతి నాయకులు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు ను. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు దళిత వృత్తి



రేక పోరాట కన్వీనర్ పసుల లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ పంగేటి సత్యనారాయణ, గ్రామ కన్వీనర్ న్యాతకాని వనయ్య, కిన్నెర చిరంజీవి, కుల పెద్ద మనుషులు వంగేటి రవికుమార్, తుప్పరి రమేష్,వంగేటి వేణు, సిరిమిళ్ళ రాజేందర్, లక్ష్మణ్, బాలరాజు,గోవర్ధన్, శ్రీనివాస్,నీలం భవన్,గజ్జల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

శనివారం 07 –12–2024





# పుష్ప 2 బాక్సాఫీస్.. టోటల్ లెక్క ఇది!

అల్లు అర్జున్ నటించిన పుష్ప 2: ది రూల్ ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సునామీ తరహాలో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజే ఈ సినిమా ఇండియన్ సినిమా చరిత్రలోనే అతి పెద్ద ఓపెనింగ్ డే రికార్డును నమోదు చేసింది. బాలీవుడ్ రికార్డులను కూడా దాటేసి పుష్ప బ్రాండ్ పవర్ ను చూపించింది. మేకర్స్ విడుదల చేసిన అఫీషియల్ పోస్టర్ ప్రకారం, సినిమా మొదటి రోజే 294 కోట్ల గ్రాస్‌ను సాధించినట్లు క్లారిటీ ఇచ్చారు.తొలి రోజే సినిమా అన్ని భాషల్లో కలిపి 294 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం ఆశ్చర్యకరమైన ఫీట్. హిందీ, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా భారీ సంఖ్యలో థియేటర్లలో విడుదలైంది. ఈ కలెక్షన్లు చూసిన ప్రేక్షకులు సినిమా హవా గురించి అనేక రికార్డుల లెక్కలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. పుష్ప 2 హైప్, అల్లు అర్జున్ క్రేజ్, సుకుమార్ దర్శకత్వ ప్రతిభ అలాగే మిగతా టెక్నీషియన్స్ వర్క్ సినిమాను హిట్టయ్యేలా చేశాయి.తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకంగా ఈ సినిమాకు విశేషమైన స్పందన లభించింది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, ఇతర పట్టణాల్లో థియేటర్ ముందు పండగ వాతావరణం కనిపించింది. భారీ టికెట్ రేట్లు ఉన్నప్పటికీ, కలెక్షన్లు ఏమాత్రం తగ్గకపోవడం ఈ సినిమాకు ఉన్న క్రేజ్‌ను వెల్లడిస్తుంది. ఇక ఇండియాలో అత్యధిక ఫుట్ ఫాల్స్ నమోదు చేసిన రెండవ సినిమాగా రికార్డు క్రియేట్ చేయడం విశేషం. బాహుబలి తరువాత మొదటి రోజు ఎక్కువ మంది (71 లక్షలు) వీక్షించిన సినిమాల్లో పుష్ప 2 నిలిచింది.హిందీ బెల్ట్‌లో కూడా పుష్ప 2 అదే స్థాయిలో ప్రభావం చూపించింది. హిందీ వెర్షన్ గతంలో వచ్చిన సౌత్ సినిమాల రికార్డులను బద్దలు కొట్టింది. హిందీ ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆదరించడం, అల్లు అర్జున్కు సౌత్ నుండి బాలీవుడ్‌కు వచ్చిన మరొక స్టార్‌గా గుర్తింపు తెచ్చింది. హిందీ లో మొదటి రోజు అత్యధికంగా వసూళ్ళు సాధించిన జవాన్ 65 కోట్ల రికార్డును దాటి పుష్ప 72 కోట్ల నెట్ కలెక్షన్లు అందుకున్నట్లు సమాచారం. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా, కేవలం కథాపరంగా మాత్రమే కాకుండా విజువల్ ట్రీట్ కూడా అందించింది. దేవిశ్రీ ప్రసాద్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చిత్రానికి అదనపు బలం. పుష్ప 2 లో వచ్చే ప్రతి మాస్ సీన్‌ను ప్రేక్షకులు థియేటర్‌లో విజిల్స్ తో ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా జాతర ఎపిసోడ్, క్లయిమాక్స్ ఫైట్ హైలైట్స్ గా నిలిచాయి. మొత్తం వరల్డ్ వైడ్ కలెక్షన్స్ 294 కోట్ల గ్రాస్. ఈ నెంబర్ సినిమాకు కొత్త రికార్డును తీసుకొచ్చింది. ఇంతవరకు RRR, బాహుబలి 2, కేజీఎఫ్ 2 వంటి సినిమాలు నిలబెట్టుకున్న రికార్డులను పుష్ప 2 దాటింది. దీన్ని చూసి టాలీవుడ్ మాత్రమే కాదు, బాలీవుడ్, కోలీవుడ్, ఇతర ఇండస్ట్రీలు కూడా ఆశ్చర్యపోతున్నాయి. మరి రాబోయే రోజుల్లో లెక్క ఇంకా ఏ రేంజ్ లో పెరుగుతుందో చూడాలి.






## ముగిసిన మొదటి రోజు ఆట..

# ఫలించని టీమిండియా బౌలర్ల కష్టం

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా నేడు ఆగస్టు 6 అడిలైట్ వేదికగా రెండో టెస్ట్ మొదలైంది. ఈ టెస్టు డే అండ్ నైట్ కావడంతో పింక్ బాల్ తో మ్యాచ్ ఆడారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా కేవలం 180 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ ఆర్ వికెట్లు తీయగా టీమిండియా తక్కువ పరుగులకే కుప్పకూలింది. టీమిండియా మొదటి ఇన్నింగ్స్ లో 180 పరుగులకే ఆలౌట్ అయింది. ముఖ్యంగా ఇన్నింగ్స్ మొదటి బంతికి యశస్వి జైస్వాల్ మిచెల్ స్టార్క్ బౌలింగ్ లో ఎల్బిడబ్ల్యుగా వెనుతిరిగాడు. ఆ తర్వాత కొద్దిసేపు కేఎల్ రాహుల్, శుభమన్ గిల్ లు స్కోర్ బోర్డ్ పై నెమ్మదిగా పరుగులు రాబట్టారు. ఇందులో భాగంగా 69 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ 37 పరుగుల చేసి పెవిలియన్ చేరాడు. వెంటనే క్రీజ్ లోకి వచ్చిన కోహ్లీ ఏడు పరుగులు మాత్రమే సాధించి మరోసారి నిరాశపరిచాడు. ఆ తర్వాత శుభమన్ గిల్ కూడా 31 పరుగుల వద్ద పెవిలియన్ కు చేరాడు.ఆ తర్వాత క్రీజ్ లోకి వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి కేవలం 3 పరుగులకే నిరాశపరిచాడు. దింతో కేవలం 87 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత హైదరాబాద్ కుర్రోడు నితీష్ కుమార్ రెడ్డి 54 బంతుల్లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్ల సహాయంతో 42 పరుగులు సాధించి టాప్స్ స్కోరర్ గా నిలిచాడు. మరోవైపు రిషబ్ పంత్ 21, రవిచంద్రన్ అశ్విన్ 22 పరుగులు చేయడంతో టీమిండియా గౌరవమైన స్కోరును అందుకుంది. ఆస్ట్రేలియా బౌలింగ్ డిపార్ట్మెంట్ లో మిచెల్ స్టార్క్ 6 వికెట్లు తీయగా ప్యాట్ కమిన్స్, బొలాండ్ చెరో 2 వికెట్లు తీశారు.

ఇక మొదటి ఇన్నింగ్స్ మొదలు పెట్టిన ఆస్ట్రేలియా మొదట కాస్త ఆచితూచి ఆడింది. దీంతో స్కోర్ రోడ్డుపై పరుగులు రావడం కష్టంగా మారింది. ఓపెనర్ ఉస్మాన్ క్వాజా బుమ్రా బౌలింగ్ లో రోహిత్ శర్మ కు క్యాచ్ ఇచ్చి 13 పరుగుల చేసి వెలియన్ చేరాడు. ఆ తర్వాత మరో వికెట్ కోల్పోకుండా ఆస్ట్రేలియా చాలా జాగ్రత్తగా, నెమ్మదిగా ఆడింది. ఈనెబద్ధంలో ఆస్ట్రేలియా బ్యాట్స్మెన్స్ మేక్స్వీనీ 38 పరుగులు, లబ్సింగే 20 పరుగులతో అజయంగా క్రీజ్ లో ఉన్నారు.




# ఆసియా క్రికెట్ కౌన్సిల్ కొత్త ఛైర్మన్‌గా షమ్మీ సిల్వా

సియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగా శ్రీలంక ఆటగాడు షమ్మీ సిల్వా నేడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన భారతదేశానికి చెందిన జై షా స్థానంలో ఈ బాధ్యతలు చేపట్టాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన మూడు పర్యాయాలు ACC ప్రెసిడెంట్ పదవిని చేసిన జై షా రాజీనామా చేసారు. ఇకపోతే, ఆసియా క్రికెట్ కౌన్సిల్(ACC)లో సిల్వాకు ఇది మొదటి పాత్ర కాదు. ఆయన గతంలో ఈ సంస్థకు ఫైనాన్స్ అండ్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కు నాయకత్వం వహించడం గొప్ప గౌరవమని షమ్మీ సిల్వా విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. క్రికెట్ అనేది ఆసియా గుండె చప్పుడని, ఆటను ఉన్నతీకరించడానికి, అభివృద్ధి చెందుతున్న ప్రతిభకు అవకాశాలను అందించడానికి ఇంకా అందరూ ఐక్యంగా ఉంచడానికి అన్ని సభ్య దేశాలతో కలిసి పనిచేయడానికి నేను ఎదురుచూస్తున్నానని ఆయన అన్నారు. షమ్మీ సిల్వా మూడుసార్లు శ్రీలంక క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగా ఉన్నారు. అంతేకాదు ఏసీసీలో కూడా పనిచేశారు. తన క్రికెట్ కెరీర్ గురించి చూస్తే.. అతను శ్రీలంక తరపున ఎప్పుడూ క్రికెట్ ఆడలేదు. అతను 4 ఫస్ట్ క్లాస్, 1 లిస్ట్ ఎ మ్యాచ్ మాత్రమే ఆడాడు. షమ్మీ సిల్వా క్రికెట్ కెరీర్ ప్రత్యేకంగా ఏమీ లేదు. అయితే, అడ్మినిస్ట్రేటర్‌గా శ్రీలంక క్రికెట్‌కు ఎన్నో మంచి పనులు చేశాడు. ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు చేపట్టారు. దీంతో అతను ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఛైర్మన్ పదవిని కోల్పోవాల్సి వచ్చింది. దీంతో పాటు బీసీసీఐ కార్యదర్శి పదవికి కూడా షా రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే, ఒకే సమయంలో ఒక వ్యక్తి మాత్రమే ఒక పదవిని నిర్వహించగలడు. దీని కారణంగా త్వరలో బీసీసీఐలో పెద్ద మార్పును చూడవచ్చు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in